జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 7 సంచిక 237 | హైదరాబాద్, నవంబరు 07 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# యువత పరిణితితో ఓటు వేయాలి

## పాలమూరుకి ఆ గతి పట్టించిందెవరు..?: కేసీఆర్




పాలమూరు, ప్రజాపాలన ప్రతినిధి : దేవరకద్ర సభ దాదాపు 5 గంటల ఆలస్యంగా ప్రారంభమైంది. సమయం తక్కువగా ఉండటంతో.. కేవలం 12 నిమిషాల్లోనే సీఎం తన ప్రసంగాన్ని ముగించి అక్కడి నుంచి బయలుదేరారు. పాలమూరు జిల్లా ఒకప్పుడు పాలుకారిన జిల్లా అని, అద్భుతమైన జిల్లా అని.. సమైక్య రాష్ట్రంలో ఈ జిల్లాను ఎవరూ పట్టించుకున్నపాపాన పోలేదని చెప్పారు సీఎం కేసీఆర్. చివరకు ఇక్కడ గంజి కేంద్రాలు పెట్టే పరిస్థితికి తెచ్చారని, ఆ గతి పట్టించిన కాంగ్రెస్ ని ఏం చేద్దామని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాకే జిల్లా పరిస్థితి మారిందని గుర్తు చేశారు కేసీఆర్. తెలంగాణ ఊరికే రాలేదని మొండి పట్టుదలతో పోరాటం చేస్తే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు కేసీఆర్. దేశవ్యాప్తంగా 33 పార్టీల మద్దతు కూడగట్టామని, 14 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆయన ఎప్పుడూ తన దగ్గర వ్యక్తిగత కోర్కెలు కోరలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఆయన ప్రయత్నించారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కాలని మోటర్ లేదు, ఎండని పొలం లేదు ఆలోచించాలి.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని చెప్పారు సీఎం కేసీఆర్. ఆపద మొక్కులు మొక్కేవారిని చూసి మోసపోవద్దన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల్ని ఇబ్బంది పెట్టింది ఎవరు, తెలంగాణ సాధించి అభివృద్ధి చేసి చూపించింది ఎవరో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యతిరేకి అని చెప్పారు కేసీఆర్. పాలమూరు జిల్లా అభివృద్ధికి, ప్రాజెక్ట్ ల ఏర్పాటుకి స్థానిక మంత్రులు కంకణం కట్టుకున్నారని, వారి కృషి వల్లే ఇప్పుడు జిల్లా అభివృద్ధి చెందుతోందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కాలని మోటర్ లేదు, ఎండని పొలం లేదు అభివృద్ధి చేయకపోగా, కనీసం అభివృద్ధికి సహకరించడంలేదని ప్రతిపక్షాలపై మండిపడ్డారు.

(మిగతా 2లో..)

# కౌన్ బనేగా తెలంగాణ సీఎం..?


## తర్జనభర్జనలో ప్రధాన పార్టీలు.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే..!



హైదరాబాద్: ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణకు సీఎం ఎవరు? ఇదే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. హ్యాట్రిక్ కొట్టి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని BRS చెబుతుంటే.. తమ పార్టీ అభ్యర్థే సీఎం కాబోతున్నారని కాంగ్రెస్ అంటోంది. అటు బీసీ వ్యక్తినే సీఎం అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. ఇంతకీ.. కౌన్ బనేగా తెలంగాణ సీఎం..? తెలంగాణలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. గెలుపుపై ఎవరికివారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో గెలిచి..ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అధికార బీఆర్ఎస్ పార్టీ అంటోంది. అంతేకాదు సౌతిండియాలోనే కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టించబోతున్నారని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఇక ముఖ్యమంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీలో పోటాపోటీ ఉంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తామే సీఎం అంటూ పలువురు నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. తాజాగా ఆ పార్టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కూడా సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ బిడ్డలకు రాష్ట్ర నాయకత్వం దక్కబోతోందన్నారు.కాంగ్రెస్ గెలిచాక సీఎం ఎవరు అనేది సోనియాగాంధీ, రాహుల్, ఖర్గే నిర్ణయిస్తారన్నారు జగ్గారెడ్డి. ముఖ్యమంత్రి పదవిపై ఇప్పుడు ఎవరు మాట్లాడకపోతేనే మంచిదన్నారు. మరోవైపు బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తినే ముఖ్యమంత్రి చేస్తామని కమలంపార్టీ ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలోనూ అదే చెబుతోంది.

(మిగతా 2లో..)

# నేడే మిజోరం, ఛత్తీస్‌గఢ్ తొలి విడత పోలింగ్..



ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫీవర్ నెలకొంది.. అప్పుడే పోలింగ్ టైమ్ వచ్చేసింది. మంగళవారం ఛత్తీస్‌గఢ్ (మొదటి విడత), మిజోరం ఎన్నికల పోలింగ్ జరగనుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రచారానికి బ్రేక్ పడింది.. ప్రలోభాల పర్వం మొదలైంది. ఈ రెండు రాష్ట్రాల్లో పోలింగ్ నేపథ్యంలో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలో 90 స్థానాలు ఉండగా.. తొలి దశలో 20 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మిజోరం అసెంబ్లీలో 40 స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరగబోతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది. కానీ తొలిదశలో ఓటు వెయ్యనివ్వకుండా భయపెట్టేందుకు మావోయిస్టులు కొంత హింసకు పాల్పడ్డారు. ఇది ఓటింగ్‌పై ప్రభావం చూపుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో..

ఛత్తీస్‌గఢ్‌లో మొదటి దశలో, 25 మంది మహిళలు సహా 223 మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని 40,78,681 మంది ఓటర్లు నిర్ణయించనున్నారు. ఇందులో 19,93,937 మంది పురుషులు, 20,84,675 మంది మహిళలు, 69 మంది థర్డ్ జెండర్లు ఉన్నారు. 20 స్థానాలకు గాను 5304 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ 68 స్థానాలు గెలుచుకోగా.. భూపేష్ బఘేల్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ 43.9 శాతం ఓట్లను సాధించగా, బీజేపీ 15 సీట్లు గెలుచుకుని 33.6 శాతం ఓట్లను సొంతం చేసుకుంది.

పోటీలో ఉన్న ప్రముఖులు వీరే..

రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్, ఎంపీ దీపక్ బైజ్ (చిత్రకోట్), మంత్రులు కవాసీ లఖ్మా (కొంటా), మోహన్ మార్కం (కొండగావ్), మహ్మద్ అక్బర్ (కవార్ధా), ఛవీంద్ర కర్మ (దంతెవాడ) తొలి దశలో అధికార కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ అభ్యర్థులలో ఉన్నారు. బీజేపీ నుంచి ప్రధాన అభ్యర్థులు మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ (రాజ్‌నంద్‌గావ్), మాజీ మంత్రులు కేదార్ కశ్యప్ (నారాయణపూర్), లతా ఉసెండి (కొండగావ్), విక్రమ్ ఉసెండి (అంతగఢ్), మహేష్ గగ్డా (బీజాపూర్). కేశ్కల్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి నీలకంఠటేకం పోటీ చేస్తున్నారు.

మిజోరంలో..

మిజోరం రాష్ట్రంలోని 40 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మిజోరంలో మొత్తం ఓటర్ల సంఖ్య 8,51,895. వీరిలో 4,12,969 మంది పురుషులు, 4,38,925 మంది మహిళలు, 1(ఒకరు) థర్డ్ జెండర్ ఉన్నారు. మిజోరంలో మొత్తం 4,973 సర్వీస్ ఓటర్లు ఉన్నారు. ఎన్నికల బరిలో మొత్తం 174 మంది ఉన్నారు. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ , జోరం పీపుల్స్ మూమెంట్, కాంగ్రెస్ పూర్తిస్థాయిలో అభ్యర్థులను రంగంలో దించాయి. బీజేపీ 23 మందిని, ఆప్ నలుగురిని పోటీలో నిలిపాయి. మరో 27 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

## ఈనెల 20న

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ అభ్యర్థుల ఎంపిక

### పార్టీ జాతీయ అధ్యక్షుడు కటికల శివ భాగ్యారావు...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యం లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ "ఆల్ తెలుగు ప్రజా పార్టీ" జనరల్ బాడీ సమావేశం ఈ నెల 20 న విజయవాడ గాంధీనగర్ లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి పూలే అంబేద్కర్ ఆశయాల సాధనకు గత 4 సంవత్సరాల నుంచి పార్స్ లో పని చేస్తున్న సభ్యులందరికీ ఆహ్వానం పలికారు పార్స్ నేషనల్ కన్వీనర్,ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగే సమావేశంలోఎంపిటీసీగా ,జడ్పిటిసిగా , ఎంపీపీగా ,ఎమ్మెల్యేగా ,ఎంపీగా ,పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక మరియు పార్టీ పదవుల ఎంపిక సెలక్షన్ జరుగుతుందని తెలిపారు.పోటీ చేసే నాయకులు ,పార్టీ పదవులు కోరుకునే వారు ,వారి మద్దతుదారులతో పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. పార్టీ విధి విధానాలతో పాటు పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక ఆ సమావేశంలోనే చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# సీపీఐ-కాంగ్రెస్ పొత్తు ఫైనల్..



హైదరాబాద్: తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్-సీపీఐ మధ్య ఎట్టకేలకు పొత్తు కుదిరింది. సీపీఐ ఆఫీసుకు వెళ్లిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పొత్తుపై అధికారిక ప్రకటన చేశారు. సీపీఐ కొత్తగూడెం స్థానం నుంచి పోటీ చేస్తుందని ప్రకటించారు. కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం కృషిచేస్తామని ప్రకటించారు రేవంత్ రెడ్డి. ఎన్నికల తర్వాత సీపీఐకి రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇక సీపీఐ-కాంగ్రెస్ మధ్య సమన్వయం కోసం కమిటీ వేస్తామని ప్రకటించారు రేవంత్ రెడ్డి. పెద్దమనసుతో సహకరించాలని సీపీఐని కోరినట్లు చెప్పారు. మొదట్లో లెఫ్ట్ పార్టీలు పది స్థానాలు కోరగా అందుకు కాంగ్రెస్ అంగీకరించలేదు. తర్వాత రెండు స్థానాలు ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే ఇచ్చే రెండు స్థానాల విషయంలో భిన్నాభిప్రాయాలు వచ్చాయి. కాంగ్రెస్‌తో పొత్తు కుదరకపోవడంతో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని సీపీఎం ప్రకటించింది. 14 స్థానాలకు అభ్యర్థులను సైతం ప్రకటించింది. మరో 4-5 స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామని స్పష్టం చేసింది. సీపీఐ పోటీ చేసే చోట వారికి మద్దతిస్తామని ఆ పార్టీ నేత తమ్మినేని వీరభద్రం ఇప్పటికే ప్రకటించారు.

# బీజేపీ మేనిఫెస్టోలోని అంశాలు లీక్..

## ఆసక్తికర హామీలతో రానున్న కమలం పార్టీ..



హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికల తేదీ దగ్గర పడుతోంది. ఓ వైపు నామినేషన్లు, మరో వైపు అభ్యర్థుల ప్రకటనలో అన్ని పార్టీలు బిజీగా ఉన్నాయి. దాదాపు అన్ని పార్టీలకు సంబంధించిన అభ్యర్థుల ప్రకటన చివరి దశకు వచ్చింది ఇక పార్టీ మేనిఫెస్టోలో పైనే అందరి దృష్టిపడింది.అధికార పార్టీ బీఆర్ఎస్ మేనిఫెస్టోను అధినేత కేసీఆర్ ప్రకటించారు. పెన్షన్లు, రైతుబంధు పెంపుతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఇదే మేనిఫెస్టోతో ఊరూరా ప్రచారాన్ని కూడా మొదలుపెట్టారు బీఆర్ఎస్ నాయకులు. ఇక కాంగ్రెస్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రచారంలో ముందుంది కాంగ్రెస్ పార్టీ. ఇంటింటికి కాంగ్రెస్ తన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ గ్యారెంటీ కార్డులను కూడా ఇస్తుంది. ఇవే అంశాలను పొందు పరుస్తూ మేనిఫెస్టోను కూడా త్వరలోనే విడుదల చేయనుంది కాంగ్రెస్.ఇదిలా ఉంటే.. ఎప్పుడు విభిన్నంగా ఆలోచించే బీజేపీ మేనిఫెస్టో విషయంలో కూడా అదే ధోరణిని ప్రదర్శిస్తోంది. సంక్షేమ పథకాలు ఉంటాయని ఆచరణ సాధ్యం గల పనులు మాత్రమే మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామని చెప్పుకొస్తున్నారు బీజేపీ నేతలు. అయితే మ్యానిఫెస్టోకి సంబంధించి కొన్ని కీలకమైన అంశాలు లీక్ అయ్యాయి. వీటి ప్రకారం.. పలు నగరాలకు పాత పేర్లు పెట్టాలని మ్యానిఫెస్టోలో పొందుపరిచిందని సమాచారం వాటి వివరాలు పరిశీలిస్తే.. హైదరాబాద్ - భాగ్యనగర్‌గా, నిజామాబాద్ - ఇందూర్గా వికారాబాద్- గంగవరంగా, కరీంనగర్ - కరీనగర్‌గా, మహబూబ్‌నగర్-పాలమూరుగా, అదిలాబాద్ -ఎదూలపురంగా, మహబూబాబాద్ - మానుకోట గా పేరు మార్చాలని మేనిఫెస్టోలో చేర్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసే అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా నగరాల పేరు మార్పు గురించి అనేకసార్లు ప్రస్తావించారు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా హైదరాబాద్‌కు సంబంధించి పేరు మార్చాలన్న ప్రతిపాదన బీజేపీ నుంచి వినిపించింది. ఆ ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా పుంజుకున్న విషయం అందరికీ తెలిసిందే. అదే సెంటిమెంట్‌ని రాష్ట్ర మొత్తం కూడా ఆపాదించాలని చూస్తుంది. బీజేపీ ఈనెల 12వ తేదీన లేదా 14వ తేదీన మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. మేనిఫెస్టోకు సంబంధించి బీజేపీ తీవ్ర కసరత్తు చేసినట్లు సమాచారం.

## నవంబర్ 30న

# కేసీఆర్ సినిమా బ్లాక్‌బస్టరే..

### సెంచరీ కొట్టడం ఖాయం : మంత్రి కేటీఆర్




వేములవాడ : నవంబర్ 30న కేసీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొట్టబోతోందని, సెంచరీ కొట్టడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.మన తెలంగాణ స్టోరీకి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం మన నాయకుడు, మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఇది బ్లాక్ బస్టర్. అవతల కాంగ్రెస్ సినిమాకు.. కన్నడ ప్రొడ్యూసర్, ఢిల్లీ డైరెక్టర్, గుజరాత్ యాక్టర్. సినిమా అట్టర్ ఫ్లాప్ డిజాస్టర్. ఇది బ్లాక్ బస్టర్, అది డిజాస్టర్. రేపు తెలంగాణను ఎవరూ నడపాలనేది మోదీ, రాహుల్ కాదు డిసైడ్ చేయాల్సింది.. తెలంగాణ గల్లీ డిసైడ్ చేయాలి. ఢిల్లీ కాదు. మళ్లా ఢిల్లీకి మన జుట్టు ఇస్తే ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి దిగుతడు. ఏదో మాట్లాడి ఆగం చేస్తరు. వేములవాడలో పోటీ చేస్తున్నది లక్ష్మీనరసింహారావు కాదు.. కేసీఆర్ అనుకోవాలి. మీరు అవతలి పార్టీకి ఓటేస్తే.. అది పోయేది ఢిల్లీకి, గుజరాత్‌కు.. ఆ తర్వాత అన్యాయం జరిగేది మనకు. వేములవాడకు ఇండస్ట్రీలు తేవాలి అన్నారు. మంచి మెజార్టీతో గెలిపించండి. మీ నియోజకవర్గాన్ని నేను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను.

(మిగతా 2లో..)

## యువత పరిణితితో ఓటు వేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్. ఎత్తిపోతల పథకాలపై కేసులు పెట్టారని, కుట్రలు చేశారని, కానీ వాటన్నిటినీ దాటుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కాలని విద్యుత్ మోటర్ లేదని, ఎండని రైతు పొలం లేదని గుర్తు చేశారు సీఎం కేసీఆర్. మళ్లీ అలాంటి రాజ్యం కావాలా అని నారాయణ పేట బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రశ్నించారు. తెలంగాణను అసలు ముంచగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారాయన. గత పాలనలో ముఖ్యమంత్రులు పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నా ఏం చేయలేదని గుర్తు చేశారు. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు కేసీఆర్. కాంగ్రెస్, బీజేపీ నేతలు జీవితంలో ఎప్పుడైనా జై తెలంగాణ అని అన్నారా..? అన ప్రశ్నించారు సీఎం కేసీఆర్. వాళ్లకు మంత్రి పదవులు ఇస్తే నోర్లు మూసేశారని గుర్తు చేశారు. జై తెలంగాణ అననివారు, ఉద్యమంలో పాల్గొననివారు ఇప్పుడు కబుర్లు చెబుతున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పిడికెడు మందితో బయలుదేరి తెలంగాణ అంతా తిరిగి ప్రజలను చైతన్యం చేశామని చెప్పారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకుండా కుటిల రాజకీయాలు చేసిందని, ఉద్యమకారుల్ని పొట్టన పెట్టుకుందని విమర్శించారు కేసీఆర్.

## కౌన్ బనేగా తెలంగాణ సీఎం..?

(మొదటిపేజీ తరువాయి)

అటు బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై ఈటల రాజేందర్ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. రాష్ట్రంలో హంగ్‌వస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయన్నారు. బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటేనన్న విమర్శలను కొట్టిపారేశారు. బీసీలకు బీజేపీ 50 శాతం సీట్లు ఇవ్వడంతోపాటు బీసీ సీఎంను ప్రకటించిందన్నారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీలను అవమానపర్చేలా వ్యవహరిస్తున్నాయని ఫైరయ్యారు. మొత్తానికి మరి కొద్దిరోజుల వ్యవధిలో సీఎం ఎవరనేది ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరు అధికారాన్ని చేపట్టి సీఎం అవ్వనున్నారనేది తేలిపోనుంది. అంతవరకూ వేచి చూడాలి.

## నవంబర్ 30న కేసీఆర్ సినిమా బ్లాక్‌బస్టరే..

(మొదటిపేజీ తరువాయి)

మీకు ఇద్దరు ఎమ్మెల్యేలు అనుకోని ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి. మెజార్టీ విషయంలో సిరిసిల్లతో పోటీ పడాలని కేటీఆర్ సూచించారు. ఆ రోజు సిక్స్ పాయింట్ ఫార్ములా తుంగలో తొక్కిన ఇందిరాగాంధీ.. మనుమడు రాహుల్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఇక్కడికి వచ్చి సిక్స్ గ్యారెంటీలు అంటుండు.. సిక్స్ గ్యారెంటీ కాదు రాహుల్ గాంధీ. నవంబర్ 30న నిన్ను తెలంగాణ సిక్స్ కొట్టుడు ఖాయం. విరాట్ కోహ్లీ సెంచరి కొట్టినట్టు కేసీఆర్ సెంచరీ కొట్టి వంద సీట్లతో తప్పకుండా గవర్నమెంట్ ఏర్పాటు చేసుడు కూడా ఖాయం. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అంటే నమ్మకం, భరోసా. సెంటిమెంట్లకు, ఆయిట్‌మెంట్లకు పడిపోకండి. మూడుసార్లు ఓడిపోయాను దండం పెడుతా అంటే పడిపోకండి. కులం కూడు పెట్టదు. సెంటిమెంట్‌తో ఏమీ కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## పద్నాలుగు రోజుల పాటు తెలంగాణలో రాహుల్,ప్రియాంకాల పర్యటన

హైదరాబాద్‌ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక పర్యటనలు ఖరారు అయింది. ఈ నెల 15 నుంచి 28వ తేదీ వరకూ తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక పర్యటనలు కూడా ఖరారయ్యాయి. ఇద్దరూ దాదాపు పథ్నాలుగు రోజుల పాటు తెలంగాణలోనే ఉండి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాని సమాచారం.

## మంచికంటి నగర్ లో తుమ్మల ప్రచారం

ఖమ్మం ప్రజాపాలన ప్రతినిధి:మంచి కంటి నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. తుమ్మల మాట్లాడుతూ నేను అధికారంలో ఉన్నప్పుడు మున్నేరుకు వరదలు వచ్చాయి.. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో కూడా వరదలు వచ్చాయి. ఈ గురువుగారు వయ్యారి భామ తొమ్మిది సంత్సరాలు నుండి ఇక్కడే ఉంటున్నాడు. తొమ్మిది రోజుల్లో ఎన్నికలు వస్తాయి అనగా గబగబా శంకుస్థాపన చేసిండు. మన కుటుంబాలు నాశనం అయ్యాక మనం మునిగి పోయాక ఎన్నికలు వస్తున్నాయి అని నోటిఫికేషన్ కు ముందు శంకుస్థాపన చేసిండు. పదవి కాలం ఐదు సంవత్సరాలే మళ్ళీ వస్తా అంటే కుదరదు వయ్యారి భామ అని సిట్టింగ్ ఎమ్మెల్యేపై విమర్శలు కురిపించారు.

## ఆసియా చాంపియన్స్ ట్రోఫీ లో విజేతగా నిలిచిన భారత మహిళల హాకీ జట్టు

రాంచీ నవంబర్ 6ప్రజాపాలన ప్రతినిధి:సొంతగడ్డపై జరిగిన ప్రతిష్ఠాత్మకమైన ఆసియా చాంపియన్స్ ట్రోఫీ లో భారత మహిళల హాకీ జట్టు విజేతగా నిలిచింది. రాంచీలో ఆదివారం జరిగిన టైటిల్ పోరులో జపాన్ పై 4-0తో గెలుపొంది.. రెండోసారి చాంపియన్‌గా అవతరించింది. మరంగ్ గొమ్కే జైపాల్ సింగ్ అస్ట్రో టర్ఫ్ హాకీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో.. భారత ప్లేయర్ల దూకుడు ముందు గట్టి పోటీనిస్తుందనుకున్న జపాన్ జట్టు తేలిపోయింది.సంగీత కుమారి, నేహా గోయల్, లల్రెమ్‌సియామి, వందనా కటారియాలు తలొక గోల్ చేయడంతో టీమిండియా అలవోకగా గెలుపొందింది. భారత జట్టు 2016లో మొదటిసారి చాంపియన్‌గా నిలిచింది. ఆ ఏడాది సింగపూర్‌లో జరిగిన ఫైనల్లో చైనాను 2-1తో ఓడించి ట్రోఫీని ముద్దాడింది.

## ఢిల్లీ వెంకన్న ఆలయం చైర్ పర్సన్ గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర దేవస్థానం సలహా మండలి చైర్పర్సన్ గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రమాణస్వీకారం చేసారు. సోమవారం ఉదయం దేవాలయ మంటపంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అడ్డంకి అంటూ బిల్లులు నిలుపుదల

### ఎన్నికల కమిషనర్ దృష్టి సారించాలని కాంట్రాక్టర్ల డిమాండ్

హైదరాబాద్ ప్రజాపాలన 6 సెప్టెంబర్: నిర్దేశించిన విధానాలు మరియు ఆర్థిక శాఖ యొక్క సమ్మతికి లోబడి ఏదైనా పని పూర్తయిన భాగానికి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి ఉండదు.

Model Code of Conduct - refer page 34 Section 5.2.1 (vii) - (d).

there shall be no bar to release of funds for the completed portion of any work subject to observance of laid down procedure and concurrence of the Finance Department. ఎన్నికల ప్రవర్తనా నియమావళి - మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు- పుట 34, , సెక్షన్ 5.2.1. సబ్ సెక్షన్‌ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు కంటే ముందు మొదలైన అభివృద్ధి పనులను యథావిధిగా కొనసాగించే అవకాశం ఉంటుంది. ఇట్టి పనులు జరిగిన వరకు సంబంధిత అధికారులు నియమ నిబంధనల ప్రకారం బిల్లులు తయారు చేసి సంబంధిత అధికారికి బిల్లు చెల్లింపుల కోసం సమర్పించే వీలుంది. ఇందుకు విరుద్ధంగా కొందరు జిల్లా అధికారులు సివిల్ పనుల బిల్లులు చెల్లించడానికి వీలు లేదని ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధన కాలం తీరిన తరువాత అంటే డిసెంబర్ నెల 5వ తేదీ వరకు చేసిన పనికి చెల్లింపులు చేయరాదని బిల్లు లు నిలుపు చేసినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఇలాంటి విషయంలో జిల్లా ఎన్నికల అధికారులకు మరొక మారు బిల్లు చెల్లింపుల విషయంలో అనుమానాలను నివృత్తి చేసి వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు వెచ్చించి సివిల్ వర్క్స్ చేయడం జరిగిందని. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు సాకుతో చేసిన పనుల బిల్లులు నిలుపుదల చేయడం భావ్యం కాదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తంచేశారు. తాము చేసిన పనికి వెంటనే బిల్లులు ఇప్పించాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కోరుతున్నారు. ఎన్నికల కమిషనర్ ఈ విషయం పై దృష్టి సారించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

## ఎన్నికల ముందు కాంగ్రెస్ మరో షాక్..

### ఆదిలాబాద్ నుంచి ముగ్గురు సీనియర్ల రాజీనామా



ఆదిలాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిత్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు అంబకంటి అశోక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్ దూబే మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మైనార్టీ సెల్ సేవాదళ్ పలువురు రాజీనామా చేశారు.ఇటివలే అమెరికా నుండి కొత్తగా వచ్చిన ఎన్ఆర్ఐ, ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న కంది శ్రీనివాస్ రెడ్డికి ఆదిలాబాద్ కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ముగ్గురు సీనియర్లతో సంజీవ రెడ్డి ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. తనకు డబ్బులు ఉన్నాయని అహంకారంతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటుకు 10,000 ఇస్తామని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైకమాండ్ సైతం తమకు అన్యాయం చేసిందన్నారు.పార్టీలో కొత్త అధ్యక్షుడు వచ్చిన తర్వాత డబ్బులకే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని కనీసం ఐదేళ్లు కూడా పార్టీలో పనిచేయని వారికి టికెట్లు ఇచ్చి కార్యకర్తల గొంతు కోశారన్నారు. రేవంత్ రెడ్డి తమను ఉంటే ఉండండి పోతే పోనీ అని అన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తాము మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నామన్నారు.డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేశామని ఈ రోజు రాజీనామా చేస్తున్న అని చెప్పడానికి నోరు కూడా రావడం లేదని భావోద్వేగానికి గురయ్యారు. తన జీవితం మొత్తం పార్టీకి అంకితం చేస్తే పార్టీ తమని కాదని ఇతరులకు టికెట్ ఇచ్చిందన్నారు. 20 ఏళ్ల అనుబంధాన్ని తెంచుకోవాల్సి వస్తుందని కన్నీరు పెట్టుకున్నారు.

అటు మంచిర్యాల జిల్లాలోని ఇదే పరిస్థితి

చెన్నూర్ టికెట్ ను ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి బోడ జనార్ధన్ సైతం పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ వివేక్ కు టికెట్టు ఇస్తున్నట్లు ఖరారు చేయడంపై ఆయన పార్టీని వీడారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పంపించారు. బోడ జనార్ధన్ ఈ నెల 7న మందమర్రిలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

బోథ్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీలో ఇరుకులు ఎదురవుతున్నాయి. పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా మంచిర్యాల జిల్లాలో ఉండే వెన్నెల అశోక్ కు టికెట్ ఇవ్వడంపై స్థానిక కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ఎవరు కూడా ఆ మద్దతు ఇవ్వమని ప్రకటించారు. వారంతా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని సంప్రదించి బోథ్ టికెట్ స్థానికులకు ఇవ్వాలని చెప్పడంతో ఆయనకు బీఫామ్ కూడా ఇవ్వలేదని, దీంతో అక్కడ అభ్యర్థి మార్చే అవకాశాలు ఉన్నాయన్నట్లుగా వినిపిస్తోంది. ఈ విషయంపై ఆదివాసి సంఘాలు తుడుందెబ్బ నాయకులు మండిపడ్డారు. బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వెన్నెల అశోక్ కు టికెట్టు ఇచ్చి మళ్లీ ఆ అభ్యర్థిని మార్చి ఇతరులకు టికెట్ ఇస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఒకవేళ అలాంటి గతి జరిగితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## కేసీఆర్ కి ఎన్నికలు కంటే భావితరాల భవిష్యత్తే ముఖ్యం: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.మాది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు బీసీల ప్రభుత్వమని తెలి పారు. సోమవారం నిజామాబాద్ జిల్లాల్లో ని జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు పొన్నాల లక్షయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డి లతో కలిసి కల్వకుంట్ల కవిత విలేకరులతో మాట్లాడారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఎన్నికలు ఉన్నాయి కాబట్టే బీసీలపై ఇతర పార్టీలకు ప్రేమ వచ్చిం దని, ఎన్నికలు లేనప్పుడు బీసీలపై ప్రేమ చూపించింది ఎవరనేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారని స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, భావితరాల భవిష్యత్తే సీఎం కెసిఆర్ కి ముఖ్యమని తేల్చి చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదని అన్నారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించారన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని అన్నారు. “బీసీ అధ్యక్షుడిని తొలగించి కొత్తగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని అంటున్నారు. ఉన్న పదవిని ఊడగొట్టి ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాదని తెలిసి మరీ లేని పదవిని ఇస్తామని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే. గత ఎన్నికల్లో బిజెపి 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పో యింది. ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉంది. బీసీ ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి చేస్తారు? బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదం కాదు. ” అని స్పష్టం చేశారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని, తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు కాబట్టి కచ్చితంగా సీఎం కేసీఆర్ కే అండగా నిలబడ తా రని తేల్చి చెప్పారు.ఎన్నికలు వచ్చినందునే ఇతర పార్టీలకు బీసీలపై ప్రేమ ఉప్పొంగుతోంద ని అన్నారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్మూ ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. 2010లో రాజ్యసభలో మహిళా బిల్లును ఆమోదించిన సమయంలో ఓబీసీ మహిళ లకు కోటా కల్పించ లేమని కూడా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

## ఎన్నికల ప్రచారంలో కారు గుర్తు జోరు

### కారేపల్లి మండలం బిఆర్ఎస్ నాయకుల ఇంటింట విస్తృత ప్రచారం




కారేపల్లి నవంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి: చిన్నమడంపల్లి పంచాయితీ చిన్నమడం పల్లి, కొత్తూరు తండా, మోకాళ వారి గుంపు, లాల్ తండా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో , ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సీనియర్ నాయకులు ఉన్నం వీరేందర్, సుడిగాలి బిక్షామయ్య, బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, డోంకెన రవీందర్, పప్పుల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బాణోత్ రమేష్, సర్పంచ్ లు మొగలి ఆదినారాయణ, బాణోత్ కుమార్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల యువజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, జడల కళ్యాణ్, గుగులోత్ హారు, బాణోత్ రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బాణోత్ రూప్ల, ఉపసర్పంచ్ బాణోత్ హుస్సేన్, స్థానిక నాయకులు జిగట ముత్తయ్య, సోది కోటేశ్వరరావు, ధరావత్ రాజు, ధరావత్ హథిరాం, కెలోత్ రాందాస్, బచ్చల కోటేశ్వరరావు, కోర్స పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో 35 వేల మంది దొంగఓట్లు



ఖమ్మం నవంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లాలో ఇంటి నెంబర్లు లేకుండా ఓట్ల నమోదు వ్యవహారాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లిన తుమ్మల,జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 35 వేలకు పైగా ఓట్లు ఇంటి నెంబర్లు లేకుండా నమోదు చేశారని ఫిర్యాదు, నియోజకవర్గాల వారి నమోదు చేసిన దొంగ ఓట్ల వివరాలను ఈసీకి అందించిన తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కి , సీఈఓ, ఇతర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్న తుమ్మల, గతంలో చేసిన తొమ్మిది ఫిర్యాదుల వివరాలను కూడా ఈసీకి పంపిన తుమ్మల నాగేశ్వరరావు,ఓట్ల జాబితా తుది ప్రకటన వెలువడనున్న నేపథ్యంలో దొంగ ఓట్లపై దృష్టి సారించాలని ఈసీకి విజ్ఞప్తి,ఇంటి నెంబర్లు లేకుండా నమోదు చేసిన ఓట్లను వెంటనే తొలగించాలని కోరిన తుమ్మల,బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరిన తుమ్మల, జాబితాల నుంచి దొంగ ఓట్లను తొలగించిన తర్వాతనే తుది ప్రకటన విడుదల చేయాలని విజ్ఞప్తి

## సీఎం కెసిఆర్ హెలికాప్టర్ కు సాంకేతిక లోపం




హైదరాబాద్ నవంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి: ,తెలంగాణ లో ఎన్నికల ప్రచారం నేటి నియోజక వర్గాల పర్యటన లో భాగంగా దేవకద్ర కు వ్యవసాయ క్షేత్రం నుండి వాయుమార్గాన బయలుదేరిన సీఎం కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ లో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో అప్రమత్తమైన పైలట్ మార్గమధ్యం నుండి తిరిగి వ్యవసాయ క్షేత్రానికి హెలికాప్టర్ ను మళ్లించి సురక్షితంగా లాండింగ్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ మరో ప్రత్యామ్యాయ హెలికాప్టర్ ను ఏవియేషన్ సంస్థ వారు ఏర్పాటు చేయనున్నారు. అని సమాచారం మరి కాసేపట్లో హెలికాప్టర్ రాగానే బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నేటి పర్యటనను యథావిధిగా కొనసాగించనున్నారు.

## ఎప్పుడో ఒక్కసారి మన ఊరికి వచ్చి వెళ్లే వాళ్ళు కావాలా?

### మీకు నిత్యం మీ ముందు ఉండే నేను నా కుటుంబం కావాలా : కందాళ.





పాలేరు నవంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి: కూసుమంచి మండలం మనకు స్వతంత్రం వచ్చిన అప్పటి నుంచి మనం ఎంతోమంది రాజకీయ నాయకుల్ని చూస్తున్నాము,మీ అందరి ఇంటి బిడ్డగా,పెద్ద అన్నలా సుఖాల్లో కాదు కష్టాల్లో కూడా మీకు తోడుగా ఉన్న ఏకైక ఎమ్మెల్యే కందాళ.అని మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి ప్రజలను ఉద్దేశించి అన్నారు.కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి అర్ ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ప్రచార భాగంలో ప్రతి గ్రామం తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

# అగ్రతారల చెవుల్లో బీజేపీ 'కమలం' పువ్వు

**కాషాయంపై మహిళల నేతల ఆగ్రహం**

హైదరాబాద్ నవంబర్ 6:ప్రజాపాలన ప్రతినిధి: అగ్రతారల చెవుల్లో బీజేపీ 'కమలం' పువ్వు పెట్టింది. టికెట్ ఆశించిన నాయికలకు కమలం పార్టీ మొండిచెయ్యి చూపించింది. అధ్యక్షా..అనే పిలుపు కోసం ఆశపడ్డ అలనాటి హీరోయిన్లకు బీజేపీ నిరాశే మిగిల్చింది. రెండో, మూడో జాబితాలోనైనా స్థానం దక్కుతుందని ఆశించినా.. భంగపాటే ఎదురవడంతో పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనితో బీజేపీపై మహిళా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాషాయం పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడుతున్నారు. సికింద్రాబాద్ సీటును మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండ కార్తీకారెడ్డి కూడా ఆశించారు. ఆమె సహా మరో నలుగురు మహిళలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ సీటు కోసం పద్మ, కీర్తి, జీవితారాజశేఖర్ పోటీ పడగా.. వారిని కాదని దీపక్ రెడ్డికి కట్టబెట్టారు. అంబర్‌పేట్ టికెట్ ఆశించిన మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తికి కూడా నిరాశే ఎదురైంది. సనత్‌నగర్ సీటును ఆకుల విజయ కోరగా ఆమెకు నిరాశే మిగిలింది. మాజీ ఎమ్మెల్యే జయసుధ సికింద్రాబాద్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ అగ్రనాయకత్వం జయసుధ సికింద్రాబాద్ నుంచి బరిలో ఉంటారని సంకేతాలివ్వడంతో ఆమె స్థానికులతోనూ సమావేశమయ్యారు. కానీ చివరకు ఆమెకు బీజేపీ షాకిచ్చిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు దీంతో మహిళలకు బీజేపీ అన్యాయం చేసిందని విమర్శలు వస్తున్నాయి. బీజేపీ సీనియర్ నాయకురాలు రాములమ్మది మరో కథ. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్నా.. ఆమె అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పార్టీలో ప్రాధాన్యం తగ్గడంతో ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ అమాంతంగా పడిపోవడంతో పోటీ చేసినా ప్రయోజనం ఉండదని ఆమె భావిస్తున్నట్టు సమాచారం.

# ఆగని మేడిగడ్డ వివాదం

హైదరాబాద్, నవంబర్ 6, :ప్రజాపాలన ప్రతినిధి:మేడిగడ్డ అనకట్టపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికపై తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్‌కీలక వ్యాఖ్యలు చేశారు. నివేదికలో అనకట్టకు సంబంధం లేని అంశాలున్నాయన్న ఆయన, వాస్తవాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. రాష్ట్ర అథారిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించలేదన్నారు రజత్ కుమార్. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికలో తొందర పాటు అంశాలున్నాయని వెల్లడించారు. విచారణ పూర్తికాకుండా కుంగుబాటుకు సరైన కారణాలు నిర్ధారించలేమని, ప్రస్తుత స్థితిలో కేంద్ర అథారిటీతో అంగీకరించలేమని స్పష్టం చేశారు. క్వాలిటీ కంట్రోల్ సరిగా లేదన్న అభిప్రాయంతో ఏకీభవించ లేమన్నారు రజత్ కుమార్నీ టిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీలు,



ఇంజినీర్లతో సమావేశమైన ఆయన నివేదికలోని అంశాలపై చర్చించారు. మేడిగడ్డపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో తెలంగాణ ప్రభుత్వం సమాధానం రచ్చ రేపుతున్నారు. ఎవరికి వారు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అటు సీఎం కేసీఆర్ ప్రచారాలతో హోరెత్తిస్తుంటే ఇటు ప్రతిపక్షాలు మరో వైపు హోరెత్తిస్తున్నాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న సెంటిమెంట్‌ను అనుసరించి.. సిద్దిపేట జిల్లా కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామిని కేసీఆర్ దర్శించుకున్నారు. వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల్లో నామినేషన్ వేసే ప్రతిసారి కేసీఆర్ ఈ ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. నవంబర్ 9న గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో నామినేషన్లు వేయనున్నారు కేసీఆర్. అదే రోజు బీఆర్ఎస్ ఆశీర్వాదసభల్లో కూడా పాల్గొంటారు.సోషల్ మీడియాలో వైరల్ కేసీఆర్ 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో ఈ ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసి, నామినేషన్ వేస్తున్నారు. అదే సెంటిమెంట్ ఈ ఎన్నికల్లో కూడా కొనసాగించారు బీఆర్ఎస్ అధినేత. ఇక మరోవైపు మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటూనే.. వివిధ వర్గాలు, పార్టీ నేతలతో సదస్సులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ జలవిహార్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో పాల్గొన్న కేటీఆర్..గత తొమ్మిదేళ్లలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. తమకు ప్రజలతో తప్ప ఎవరితోనూ పొత్తు లేదన్న కేటీఆర్.. మన రాష్ట్రంపై పక్క రాష్ట్రాల నేతల దాడి ఎందుకు అని ప్రశ్నించారు. కామారెడ్డిలో రేవంత్ నామినేషన్ ఇక కరెంట్ విషయంలో ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా..డీకే శివకుమార్ పేరుతో వైరల్ అయిన లేఖ మరో రచ్చ రేపుతోంది. దీంతో కర్నాటక ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు మంత్రి కేటీఆర్. అయితే అసలు ఆ లేఖ తాను రాయలేదంటూ డీకే శివకుమార్ ట్వీట్ చేయడం మరో కొసమెరుపు. పొత్తు ఖరారైనట్లేనా..? మరోవైపు తెలంగాణలో బీజేపీ జనసేన పొత్తు దాదాపు ఖరారు అయినట్లు కనిపిస్తుంది. పొత్తులో భాగంగా జనసేనకు 8 లేదా 9 సీట్లు ఇచ్చే విషయాన్ని బీజేపీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో రెండు స్థానాలు, ఖమ్మంలో నాలుగు సీట్లు జనసేనకు ఇవ్వడానికి బీజేపీ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా జనసేనకు ఇచ్చే అవకాశం ఉన్న సీట్లలో కూకట్‌పల్లి, వైరా, ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెం, కోదాడ, నాగర్‌కర్నూల్, తాండూరు ఉన్నాయి. కూకట్‌పల్లితో పాటు గ్రేటర్‌లో మరో సీటు జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

# ఖాళీ అవుతున్న "గులాబీ కారు"

**పొంగులేటిని వదులుకున్న దౌర్భాగ్యమేనా...!?**
**బీఆర్ఎస్ లో తీవ్రరూపం దాలుస్తోన్న అసమ్మతులు..**
**నియోజకవర్గాల్లో బహిర్గతమవుతోన్న విభేదాలు**
**ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నేతల మంతనాలు...**
**సొంత పార్టీ నేతల మధ్య ఎడ మొహం పెడ మొహం...**
**ఎన్నికలు సమీపిస్తోన్న కొద్దీ బీఆర్ఎస్ పార్టీకి వరుసగా రాజీనామాల పర్వం**
**"పేట" సెంటిమెంట్ రిపీట్ కానుందా...!?**

అశ్వారావుపేట, నవంబర్ 6,ప్రజాపాలన ప్రతినిధి:"కారు"కు పంక్చర్ అయ్యిందో లేదా ఇంజన్ కరాబ్ అయ్యిందో తెలియదు గానీ... అందులో ప్రయాణిస్తున్న ప్రయాణి(నాయ)కులు ఒక్కొక్కరు దిగి పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ జెండాకు ఎదురు గాలులు వీస్తున్నాయనడంలో సందేహం లేదు. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం పరిస్థితి కూడా అదే విధంగా కొనసాగుతోంది. ఇక్కడ పార్టీ నాయుకులు ఒక్కొక్కరిగా తన అనుచరులతో కలిసి రాజీనామాలు చేయటంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కలవరం మొదలైంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ముఖ్య నాయుకులు అంతేగాకుండా అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసిన విషయం విధితమే. రోజు వరుసగా కార్ పార్టీకి రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయుకులు, ప్రజా ప్రతినిధులను కార్యకర్తలను చేజారకుండా అదుపు చేయటంలో పూర్తిగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు విఫలం చెందారని కార్యకర్తలు, పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో మెచ్చాకి నాయుకులకు సమన్వయ లోపం, ఆయన అసమర్ధతోనే బీఆర్ఎస్ పార్టీ బలహీన పడిందని కార్యకర్తలు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇకనైనా మెచ్చా మేల్కొని పార్టీ బలహీనతను గుర్తించి మండల, గ్రామ స్థాయిల్లో నాయకులను సమన్వయం చేసి వారికి ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పుజెప్పకపోతే పార్టీకి కోలుకోలేని దెబ్బ పడనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పొంగులేటిని వదులుకున్న దౌర్భాగ్యమేనా...!?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గులాబీ కారు స్పీడుకు, జోరుకు కారకుడైన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కారు నుంచి దిగేలా చేయటం బీఆర్ఎస్ పార్టీ దౌర్భాగ్యమేనని పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానుల నుంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పొంగులేటి స్థానం కారుకు ఇంజన్ లాంటి వారని, ఇక ఇంజన్ కరాబ్ అయితే కారు ముందుకు ఎలా సాగుతుందని ఆయన అనుచరులు చెప్పడం అతిశయోక్తి కాదేమో. పొంగులేటి ఎటువైపు ఉంటే గెలుపు అటు వైపు ఉంటుందని, అలాంటిది ఇప్పుడు పొంగులేటి కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పటికే అశ్వారావుపేట నియోజకవర్గం మొత్తం గడపగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల మనసుల్లో నాటుకుపోయేలా ప్రచారం నిర్వహించారు.దీంతో ప్రతి ఒక్క ఓటరు పార్టీ ఏదైనా కానీ శీనన్న మాతో ఉంటే చాలు అనే రీతిలో పరిస్థితులను తమ వైపు మల్చుకున్నారనడంలో సందేహం అక్కర్లేదు. దీంతో అశ్వారావుపేట నియోజకవర్గం "హస్త"మయం కానుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

బీఆర్ఎస్ లో తీవ్రరూపం దాలుస్తోన్న అసమ్మతులు...

బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతులు తారా స్థాయికి చేరుకున్నాయి. సీనియర్ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకుండా ఛోటా నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యతనివ్వడమే ప్రధాన కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. చిలికి చిలికి గాలి వానలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పాకింది. ఫలితంగా నియోజకవర్గాల్లో విభేదాలు బహిర్గతమవుతోన్నాయి. దీని పర్యవసనమే ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంతనాలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఇలా చేయడం వల్ల సొంత పార్టీ నేతల మధ్య ఎడ మొహం పెడ మొహం వేసుకుని పార్టీ బలాన్ని పెంచడానికి బదులు మరింత బలహీన పర్చుకుంటున్నారు. ఇంత జరుగుతోన్న ఏ మాత్రం సంబంధం లేకుండా ఉండటంతో పాటు అధిష్ఠానం అలసత్వం వహించడం కారు స్పీడు తగ్గడానికి ప్రధాన కారణమని పార్టీ శ్రేణులే బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. ఒక వైపు ఎన్నికలు సమీపిస్తోన్న కొద్దీ బీఆర్ఎస్ పార్టీకి వరసగా రాజీనామాల పర్వం మాత్రం ఆగడం లేదు.

"పేట" సెంటిమెంట్ రిపీట్ కానుందా...!?

అశ్వారావుపేట నియోజవర్గం ప్రజలు కొత్తదనాన్ని ఆస్వాదిస్తూ ఉంటారు. అలాంటిదే ఈ సారి గులాబీ కారుకు బ్రేక్ వేసి... మెచ్చాకు నో చెప్పి... పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో "చేయి" కలుపుతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో అశ్వారావుపేట నియోజవర్గం ప్రజలు ఇచ్చిన ఫలితాలను పరిశీలిస్తే... తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కొత్తగా అశ్వారావుపేట నియోజకవర్గం ఏర్పడిన సమయంలో 2009లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అయితే ఈ ఎన్నికల్లో మొట్టమొదటి సారిగా అశ్వారావుపేట నియోజవర్గం నుంచి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా ఒగ్గిల మిత్ర సేన గెలుపొందారు. రెండోసారి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నుంచి తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలవగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒగ్గిల మిత్రసేన ఓడిపోయారు. మూడోసారి 2018 ఎన్నికల్లో అశ్వారావుపేట అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరావు టీడీపీ అభ్యర్థిగా గెలుపొందారు. తాటి వెంకటేశ్వర్లు ఓడిపోయారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని శాసించే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావులు కారు దిగి మరీ కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపడం బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బనే చెప్పాలి. రాజకీయ పరిణామాలు చూస్తూ ఉంటే బీఆర్ఎస్ పార్టీకి ఎదురు గాలి వీస్తుందని చెప్పక తప్పదు. అశ్వారావుపేట నియోజవర్గం ఏర్పడి నుంచి ఇప్పటివరకు ఒకసారి గెలిచినా ఎమ్మెల్యే రెండో సారి గెలిచిన దాఖలాలు లేవు. 2024 ఈ నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అదే ఫలితాలు ఈ సారి ఎన్నికల్లో కూడా "పేట" సెంటిమెంట్ రిపీట్ అవుతుందేమోనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బలం కోసం బార్లా తీస్తున్నారు...

హైదరాబాద్, నవంబర్ 6,ప్రజాపాలన ప్రతినిధి: :తెలంగాణలో హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా అధికార పార్టీ బీఆర్ఎస్ దూసుకుపోతుంది. పార్టీ బలం పెంచుకునేందుకు అన్ని పార్టీల నేతల రాకకు డోర్లు బార్లా తెరిచింది కారు పార్టీ. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో చేరికలపై గందరగోళం నెలకొంది. ఎమ్మెల్యే అభ్యర్థులకు తెలియకుండానే తెలంగాణ భవన్‌లో చేరికలు జరుగిపోతున్నాయి. అయా నియోజకవర్గాల్లో ప్రత్యర్థులు సైతం అభ్యర్థులతో సంబంధం లేకుండానే గులాబీ కండువా కప్పుకుంటున్నారు. కొత్తగా చేరిన వారికి ఎన్నికల బాధ్యతలు అప్పగించాలా..? వద్దా..? వారు పార్టీలోకి వస్తే ప్లస్ అవుతారా..? మైనస్ అవుతారా అని లెక్కలు వేసుకుంటున్నారు అభ్యర్థులు.అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీఆర్ఎస్.. ఎన్నికల వేళ ఆపరేషన్ ఆకర్ష్‌తో దూసుకుపోతుంది. బీజేపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున్న నేతలు, కార్యకర్తలు ప్రతిరోజు అధికార పార్టీలోకి వచ్చి గులాబీ కండువా కప్పుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీలో అభ్యర్థుల ప్రకటన తర్వాత మరింత జోరు అందుకుంది. మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు కొంతమంది నేతల ఇంటికి వెళ్లి మరీ, గులాబీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. మరి కొంతమందిని డైరెక్ట్ వార్ రూమ్ నుంచి ఆపరేషన్ చేసి పార్టీలోకి చేర్చుకుంటున్నారు. అయితే, వారి నియోజకవర్గాల్లో చేరుతున్న నేతల సమాచారం అయా నియోజకవర్గ అభ్యర్థులకు ఉండకపోవడం చర్చనీయాంశంగా మారింది.కొన్ని సందర్భాల్లో మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు పార్టీలో చేరాలనుకునే నేతల ఇంటికి వెళ్తున్న సమాచారం కూడా పార్టీ అభ్యర్థులకు ఉండటం లేదట. చాలా చేరికల్లో అభ్యర్థులు లేకుండానే జరిగిపోతున్నాయట. తాజాగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో రామ్మోహన్ గౌడ్‌ను మంత్రి హరీష్ రావు పార్టీలో చేర్చుకునే సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డి లేకుండా జరిగిపోయిందట. అటు మానకొండూరు నియోజకవర్గం నుంచి బీజేపీ నేత గడ్డం మధు చేరే సందర్భంలో స్థానిక అభ్యర్థి రసమయి కిషన్ లేకుండానే కార్యక్రమం పూర్తయింది ఇలా చాలా చేరికలు అభ్యర్థులకు తెలియకుండా, వారు లేకుండానే జరిగిపోయాయట. కూకట్‌పల్లి కాంగ్రెస్ నేత గొట్టిముక్కల వెంగళరావు చేరిక విషయం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు చివరి నిమిషంలో సమాచారం ఇచ్చినట్ట పార్టీ వర్గాలే చెబుతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో తమ ప్రత్యర్థి పార్టీ ముఖ్య నేతలు పార్టీలోకి వస్తుండటం, అభ్యర్థులకు గందరగోళంగా మారింది. వారు తమకు అనుకూలంగా పనిచేస్తారా ? తమకు నష్టం చేస్తారా ? అన్న చర్చ జరుగుతుంది. గత ఎన్నికల్లో తమ వ్యతిరేకంగా పనిచేసిన నేతలు కూడా పార్టీ ముఖ్యనేతల సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతున్నారు. నిన్నటి వరకు ప్రత్యర్థులుగా పనిచేసిన నాయకులు కూడా గులాబీ కండువా కప్పుకుంటున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో వారికి బాధ్యతలు అప్పగించాలా వద్దా అన్న మీమాంసలో అభ్యర్థులు ఉన్నారట.ఒక వైపు ఎన్నికల్లో అందరిని కలుపుకుపోవాలని పార్టీ అధిష్టానం అభ్యర్థులకు సూచిస్తోంది. అయితే కొత్తగా చేరుకున్న వారిని బాధ్యతలు ఇవ్వాలా వద్దా.. ఇప్పుడు తమకు ప్లస్ అవుతుందా మైనస్ అవుతుందా అని అంచనా వేసుకుంటున్నారు లోకల్ నాయకులు

# నేపాల్ లో వరుస భూకంపాలకు కారణం ఏంటీ..?

ఖట్మాండు, నవంబర్ 6,ప్రజాపాలన ప్రతినిధి: :నేపాల్‌లో సంభవించిన భూకంపంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇల్లు పేకమేడల్లా కూలిపోయాయి. శుక్రవారం రాత్రి ఈ భూకంపం వచ్చింది. భూకంప కేంద్రం నేపాల్‌లోని అయోధ్యపురికి ఉత్తరాన 227 కిలోమీటర్లు, ఖాట్మండుకు పశ్చిమ-వాయువ్యంగా 331 కిలోమీటర్ల దూరంలో... 10 కిలోమీటర్ల లోతులో ఉందని గుర్తించారు. భూకంప తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. రిక్టర్ స్కేల్‌పై 6.4 తీవ్రత నమోదయ్యింది. నేపాల్‌పై తీవ్రస్థాయిలో ఇచ్చిన భూప్రకంపనలు... ఢిల్లీతో సహా ఉత్తరాది రాష్ట్రాలలో కూడా పాకాయి. ఆయా రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది.నేపాల్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 128మందికిపైగా మృతదేహాలను వెలికితీశారు. గాయపడ్డవారికి ఆస్పత్రికి తరలిస్తున్నారు. అయితే... అక్కడ పరిస్థితి భీతావహంగా ఉంది. రాత్రి భూమి కంపించగానే.. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఇళ్ల నుంచి పరుగులు పెట్టారు. రాత్రంతా ప్రజలు రోడ్లపైనే పడిగాపులు కాశారు. కొన్ని చోట్లు కొండచరియలు విరిగిపడటం వల్ల... పలు ప్రాంతాలకు రెస్క్యూ టీమ్స్ కూడా చేరుకోలేకపోతున్నాయి. హిమాలయాల ఒడిలో ఉన్న నేపాల్‌లో ఇలాంటి భూకంప ప్రకంపనలను ఎదుర్కోవడం ఇది మొదటిసారి కాదు. నేపాల్‌లో ఇంతకుముందు కూడా భూకంపాలు సంభవించాయి. 2015లో ఇచ్చిన భూకంపంలో... 8 వేల మంది మరణించారు. నేపాల్‌లోనే తరచూ భూకంపాలు ఎందుకు వస్తున్నాయి. అక్కడి భూమి కింద ఏముంది..? ఇప్పుడు చూద్దాం.నేపాల్‌లో 17 శాతం ప్రాంతం మాత్రమే చదునుగా... అంటే ఏకరీతిగా ఉంటుంది. మిగిలిన ప్రాంతంలో పర్వతాలు, అడవులు ఉన్నాయి. మైదాన ప్రాంతాన్ని తెరాయి అంటారు. నేపాల్‌కు ఉత్తరం వైపున చివరలో ఎత్తైన హిమాలయ పర్వతాలు ఉన్నాయి. భూగోళిక భూగర్భ శాస్త్రం ప్రకారం... భూమి యొక్క క్రస్ట్ పెద్ద టెక్టోనిక్ ప్లేట్‌లతో రూపొందించబడింది. ఈ టెక్టోనిక్ ప్లేట్లు కదులుతూ ఒకదానికొకటి ఢీకొంటూ ఉంటాయి. నేపాల్.. అలాంటి రెండు పెద్ద టెక్టోనిక్ ప్లేట్ల అంచున ఉంది. దీని వల్ల... ఈ రెండు పలకలు ఢీకొన్నప్పుడు నేపాల్‌లో భూకంపాలు వస్తాయి.రెండు ప్లేట్లు ప్రతి సంవత్సరం 5 సెంటీమీటర్ల చొప్పున కదులుతూ... ఒకదానికొకటి



ఢీకొంటాయి. దీని కారణంగా నేపాల్‌లో తరచుగా భూకంపాలు సంభవిస్తున్నాయి. ఈ రెండు పలకల తాకిడి కారణంగా 50 మిలియన్ సంవత్సరాల క్రితం హిమాలయ పర్వతాలు ఏర్పడ్డాయి. నేపాల్ పెద్ద సమస్య... అక్కడి బలహీనమైన భవనాలు. ఇవి భూకంప ప్రకంపనలను తట్టుకోలేవు. అందుకే భూకంపం వచ్చినప్పుడల్లా పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం జరుగుతోంది. నేపాల్‌లో ఇవాళ తెల్లవారుజామున కూడా నాలుగు సార్లు భూప్రకంపనలు సంభవించాయి. మృతుల కుటుంబాలకు నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహాల్ ప్రచండ సంతాపం ప్రకటించారు. వైద్య బృందంతో కలిసి భూకంప ప్రభావిత ప్రాంతాలకు వెళ్లారు. ఈ భూకంపంలో జజర్‌కోట్ జిల్లాలోని నల్‌గఢ్ మున్సిపాలిటీ డిప్యూటీ హెడ్ సరితా సింగ్ కూడా మృతిచెందారు. భూకంప ధాటికి ఆమె ఉంటున్న ఇల్లు కూలిపోయినట్టు అధికారులు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా ఉంటామని చెప్పారు భారత ప్రధాని నరేంద్ర మోడీ.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

మంగళవారం 07, నవంబరు 2023

# పని గంటలు పెరిగితే ఉత్పాదకత పెరుగుతుందా ?

అభివృద్ధి చెందిన, చెందుతున్న పెట్టుబడిదారీ దేశాల్లో సాంకేతిక పెరుగుదల వలన తక్కువ కాలంలో ఎక్కువ ఉత్పత్తి జరుగుతుంది. ఈ కారణంగా పెట్టుబడిదారులకు వచ్చే లాభాల్లో కార్మికులకు వాటా రావాలంటే పని గంటలు తగ్గించాలనే డిమాండ్ వస్తోందని ఇతర దేశాల అనుభవాలు కూడా తెలియజేస్తున్నాయి. ఇండియాలో కూడా అభివృద్ధి చెందిన దేశాల స్థాయిలో కాకపోయినా .... సాంకేతికత, ఆధునికత పెరిగి తక్కువ కాలంలో ఎక్కువ ఉత్పత్తి చేసే భారం కార్మికులపై పడుతోంది. అందుకని మన దేశంలోని కార్మిక సంఘాలు కూడా వారానికి 35 గంటలకు (5 రోజులు, రోజుకు 7 గంటలు చొప్పున) తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రపంచమంతా వస్తున్న ఈ పరిణామాలను గమనించకుండా నారాయణమూర్తి తమ వర్గాల ప్రయోజనాల కోసం గుడ్డిగా వారానికి 70 గంటలు పని చేయాలని నూరిపోస్తున్నారు.ఏ నినాదం వెనుక ఏ వర్గ ప్రయోజనం దాగుందో తెలుసుకోనంత కాలం ప్రజలు మోసపోతూనే వుంటారని రష్యా విప్లవనేత లెనిన్ చెప్పాడు. సుదీర్ఘకాలం పాటు అభివృద్ధి చెందగలిగే కొత్త (స్టార్టప్) కంపెనీలకు, వ్యాపారాలకు పెట్టుబడులు ఫైనాన్స్ చేసే (వెంచర్ క్యాపిటల్) సంస్థ '3 వన్ 4 క్యాపిటల్' మూడు భాగాల వీడియో సిరీస్‌ను ప్రారంభించింది. నాయకత్వ లక్షణాలను ప్రదర్శించగల్గిన పెట్టుబడిదారులతో ఇంటర్వ్యూలు చేసి తన మొదటి వీడియోను విడుదల చేసింది. 'ఇన్ఫోసిస్' పూర్వ యజమాని నారాయణ మూర్తిని, అదే సంస్థకు నాయకత్వం వహించిన మోహన్‌దాస్ పారు ఇంటర్వ్యూ చేశారు. 1947లో ప్రజలకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని, ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదని మనం ఇప్పటి వరకు చెప్తున్నాం. కానీ నారాయణ మూర్తి తన ఇంటర్వ్యూలో 1947లో తమకు (పెట్టుబడిదారులకు) రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని, 1991 నుండి ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 1991కి ముందు పెట్టుబడిదారులకు ఆర్థిక స్వేచ్ఛ లేదని పరోక్షంగా చెప్పారు. '75 సంవత్సరాల ఇండియా' పేరుతో రికార్డవుతున్న ఈ వీడియోలలో సరళీకరణ విధానాలు వచ్చిన తరువాతనే దేశంలో ఆర్థికాభివృద్ధి (జిడిపి) ఎక్కువగా జరుగుతోందన్నారు. అయితే అదే సమయంలో గత 9 సంవత్సరాల మోడీ పాలనలో అభివృద్ధి మందగించటాన్ని ప్రస్తావించలేదు.వాస్తవిక భవిష్యత్తును అంచనా వేయగలిగేదిగా షేర్ మార్కెట్‌ను నారాయణమూర్తి ప్రశంసించారు. కానీ పెట్టుబడిదారీ వర్గం దీన్ని మోసపూరితంగా నియంత్రించి తమ సంపదలు ఎలా పెంచుకుంటున్నదో మాత్రం చెప్పలేదు. మార్కెట్‌లో రిలయన్స్ (యూనిట్ 64), అదానీ సంస్థల బాగోతాలను ప్రజలు మర్చిపోతారని ఆయన భావిస్తున్నట్టున్నారు. రాజకీయాలను కూడా శాసించే స్థాయికి షేర్ మార్కెట్ ఎదిగిందన్న వాస్తవాన్ని దాచిపెట్టడం అసాధ్యం.అయితే నారాయణ మూర్తి తన ఇంటర్వ్యూలో కొన్ని వాస్తవాలను కూడా అంగీకరించారు. సరళీకరణ విధానాలు మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి, సంపన్నులకు మాత్రమే ఉపయోగపడ్డాయని...దిగువ మధ్యతరగతికి, పేదలకు లాభించలేదని ఆయన చెప్పక తప్పలేదు. వాస్తవాల నుండి ఎవరూ తప్పించుకోలేరు. మరింత మంచి భవిష్యత్ కోసం ఏం చేయాలో చెప్పమని కోరినప్పుడు ఆయన సూచించిన ప్రత్యామ్నాయం ఆదిలోనే హంసపాదులా తయారైంది. ఇక్కడ కూడా వాస్తవాలకు దూరంగా వెళ్ళిన నారాయణ మూర్తి బండి పల్టీ కొట్టింది. నారాయణ మూర్తి, మోహన్‌దాస్ పారులు కేవలం తమ అభిప్రాయాలనే కాక మొత్తం బడా కార్పొరేట్ పెట్టుబడుల కోర్కెలను ఆవిష్కరించారు. తమ వర్గ ప్రయోజనాలకు ఏది లాభమో అదే చెప్పారు. జపాన్‌లో కార్మికులు, ఉద్యోగలు సమ్మెలు చేయరని, ఎక్కువ పనిచేసి తమ నిరసనను తెలియజేస్తారని చాలా కాలం నుండి వింటున్నాం. దీనికి సింగపూర్‌ను కూడా జతచేయడం మనకు తెలుసు. అందుకనే ఆ దేశాలు బాగా అభివృద్ధి చెందాయని ప్రచారం చేశారు. అయితే అదిప్పుడు నడవడంలేదు. కానీ నారాయణ మూర్తి మరలా దీన్ని అందుకున్నారు. 75 పంవత్సరాల భారతదేశం మరింత అభివృద్ధి కావాలంటే, తమకు మంచి భవిష్యత్ కావాలంటే దేశ యువత వారానికి 70 గంటలు (రోజుకు 11.66 గంటలు అంటే 12 గంటలు) పనిచేయాలని సూచించారు. కార్మికులు ఎక్కువ గంటలు పనిచేయబట్టే అక్కడ ఉత్పాదకత పెరిగి జపాన్, జర్మనీలు అభివృద్ధి చెందాయని నారాయణ మూర్తి పేర్కొన్నారు. ప్రపంచంలో మన దేశ కార్మిక ఉత్పాదకత చాలా తక్కువని, ఉత్పాదకతను పెంచుకోవాలని, అందుకోసం వారానికి 70 గంటలు పని చేయాలని సూచించారు. ఇటీవల (అక్టోబర్ 31) హిందూ పత్రికలో వచ్చిన పరిశోధనాత్మక వ్యాసంలో పేర్కొన్న అంశాలను చూసినప్పుడు ఆయన చేసిన వాదన తప్పని తేలింది. జపాన్, జర్మనీల గురించి నారాయణ మూర్తి చెప్పినది, మనం చిన్నప్పటి నుండి వింటున్నది వాస్తవం కాదని తేలింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్‌లలో కార్మికులు సంవత్సరానికి 2200 నుండి 2400 గంటలు పనిచేశారు. అక్కడ 5 రోజుల వారం కాబట్టి ఆ ప్రకారం లెక్కేసినా ఈ దేశాలలో పనిచేసింది రోజుకు 8.3 నుండి 9 గంటలు మాత్రమే. నారాయణ మూర్తి ఊహించిన దానికంటే 3 గంటలు తక్కువ. కానీ ఆ తర్వాతి కాలంలో 1970 నుండి 2020 నాటికి ఈ దేశాలలో 1400 నుండి 1600 గంటలు మాత్రమే పనిచేశారు. రోజుకి 5.3 నుండి 6 గంటలు మాత్రమే పనిచేశారు. నారాయణ మూర్తి మరో విషయం దాచిపెట్టారు. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందే జర్మనీ, జపాన్ దేశాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాయనే వాస్తవాన్ని ఆయన చెప్పలేదు. మన దేశంలో 2019లో నిర్వహించిన కాల వినిమయ సర్వే ప్రకారం 15–29 సంవత్సరాల మధ్య ఉన్న భారత దేశ కార్మికులు సరాసరిన రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో 7.2 గంటలు, పట్టణాల్లో 8.5 గంటలు పని చేశారు. జపాన్, జర్మనీ దేశాల కార్మికుల కంటే ఎక్కువ గంటలు పని చేశారు. ఉత్పాదకత పెరుగుదల సాంకేతికత మీద ఆధారపడి ఉంటుంది. పని గంటలను బట్టి కాదని జర్మనీ, జపాన్‌ల అనుభవాలు రుజువు చేశాయి. ఆ రెండు దేశాల్లో పనిగంటలు తగ్గాయి. ఉత్పాదకత మాత్రం తీవ్రంగా జపాన్‌లో గంటకు 43 డాలర్లు, జర్మనీలో గంటకు 69 డాలర్లకు పెరిగింది. మన దేశ కార్మికులు అక్కడి కార్మికుల కంటే ఎక్కువ పని చేసినా 1970లో ఉత్పాదకత గంటకు 2 డాలర్ల నుండి 2020లో 9 డాలర్లకు కొద్దిగానే పెరిగింది. గంట పనికి ఉత్పత్తి అయ్యే స్థూల జాతీయోత్పత్తి భాగాన్ని శ్రమ ఉత్పాదకతగా లెక్కిస్తారు. జర్మనీలో 4.2, జపాన్‌లో 8 శాతం మాత్రమే అసంఘటిత రంగ కార్మికులు ఉండగా, మన దేశంలో నూటికి 89 మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. అసంఘటిత రంగం కూడా అత్యధికంగా ఉంది. అటువంటప్పుడు జర్మనీ, జపాన్ కార్మికులతో ఇండియా కార్మికుల ఉత్పాదకతను పోల్చడం పెద్ద తప్పు. నారాయణమూర్తి తన ఇంటర్వ్యూలో అమెరికా, చైనాలను పదే పదే ప్రస్తావించారు.

# ఇండియా వేదిక, కాంగ్రెస్ పోకడలు

మల్లికార్జున ఖర్గే దీనిపై మాట్లాడకపోగా బిజెపిపై పోరాటానికి 'ఇండియా' కీలకమనీ, లోక్‌సభ ఎన్నికలలో 'ఇండియా'ను ముందుకు తీసుకుపోవడానికి తాము కట్టుబడి వున్నామని పవార్ తరహాలోనే జవాబిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో తాము బిజెపిని ముఖాముఖి ఢకొాడుతున్నందున దృష్టి అటు మళ్లించామని సమర్థించుకున్నారు. తాము ప్రధాన శక్తిగా వున్న చోట ఇతరులను కలుపుకుపోవలసిన బాధ్యత కాంగ్రెస్ నిర్వహించవలసిన అవసరం వుంటుంది. అది జరగడంలేదని ఖర్గే మాటలే స్పష్టం చేస్తున్నాయి. ఇదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీతో పంజాబ్ కాంగ్రెస్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ అయిదు రాష్ట్రాలలోనూ తను అనుకున్న విధంగానే పోటీలు నిర్ణయించుకోవడం తప్ప ఎలాంటి సమన్వయానికి ప్రయత్నించిన దాఖలాలు లేవు. అసలు కాంగ్రెస్‌లోనే పూర్తి ఏకాభిప్రాయం వున్నట్టు కనిపించదు. 'ఇండియా' వేదికలో పెద్ద పురోగమనం లేదని బీహార్ ముఖ్యమంత్రి, జెడియు నాయకుడు నితీష్ కుమార్ వ్యాఖ్యానించడం యాదృచ్ఛికమేమీ కాదు. దేశ రాజకీయాలలోనూ భిన్న కూటములలోనూ ఆరితేరిన నితీష్ పాట్నాలోనే ఈ వేదిక అంకురార్పణకు చొరవ చూపించారు. దేశంలో ప్రధాని అభ్యర్థుల్లో ఆయన ఒకరని ప్రచారం జరిగినా దానిపై స్పందించకుండా రాజకీయాలు నడిపిస్తున్నారు. సిపిఐ ఆధ్వర్యంలో పాట్నాలో జరిగిన 'బిజెపి హఠావో దేశ్ బచావో' ర్యాలీలో పాల్గొంటూ ఆయన ఈ మాట అనడం కూడా గమనించదగ్గ విషయం. కాంగ్రెస్ పార్టీ అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలపైనే ఎక్కువ ఆసక్తి కలిగివున్నట్టు కనిపిస్తుందని కూడా ఆయనన్నారు. నితీష్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ షరామామూలుగా బిజెపి తనకు అలవాటైన భాషలో 'ఇండియా వేదిక ఒక తుక్డే తుక్డే గ్యాంగ్...' అని అవహేళన చేసింది. నితీష్ మాటలకు తగినట్టే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ శాసనసభ ఎన్నికల కారణంగా అందులో మునిగి పోయామని... అవి పూర్తవగానే మళ్లీ 'ఇండియా'పై దృష్టి పెంచుదామని చెప్పారట. విశేషమేమంటే బిజెపి మతతత్వంపై పోరాటంలో అయిదు రాష్ట్రాల ఎన్నికలు కూడా కీలకమైనవి. భాగస్వామ్య పార్టీలన్నీ కలిసి దాన్ని ఎదుర్కొనవలసి వుండగా అలాంటిదేమీ జరగలేదు. ఖర్గే ఆ సంగతి ప్రస్తావించకుండా ఎన్నికలు ముగిశాక కార్యక్రమాలు పెంచుదామని చెబుతున్నారు. కాంగ్రెస్ నాయకత్వం ఆలోచనా ధోరణి ఇక్కడే తెలుస్తుంది. ఉదాహరణకు మధ్యప్రదేశ్ వంటి చోట్ల ఆ పార్టీతో సర్దుబాట్లు చేసుకోవడం కోసం సమాజ్‌వాది పార్టీ, జెడియు, వామపక్షాలు ప్రయత్నించాయి. కాని ఫలించలేదు. అఖిలేష్ యాదవ్ దీనిపై తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు, నితీష్ కూడా విఫలయత్నం చేశారు. అక్కడ ఉమ్మడిగా సభ జరపాలనే ఆలోచనకు కూడా మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ విముఖత వ్యక్తం చేశారు. ఇందుకోసం ఏర్పాటైన సమన్వయ కమిటీలకు ప్రతినిధిని కూడా పంపించడానికి నిరాకరించారు. నాగపూర్‌లో జరగాల్సిన సభ కూడా ఇదే విధంగా వెనక్కుపోయింది. రాష్ట్రాలలో ఒద్దిక కష్టం గనక 2024 ఎన్నికలపై కేంద్రీకరించడం మంచిదని ఎన్‌సిపి నేత శరద్ పవార్ సూటిగానే చెప్పారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా ఈ ఎన్నికల్లో కలసి పోటీ చేసి వుంటే బావుండేదని స్పష్టం చేశారు. అది సాధ్యం కాలేదు గనకే రాజస్థాన్, చత్తీస్‌గఢ్, ఎం.పి, తెలంగాణలలో సిపిఎం విడిగానే రంగంలోకి దిగుతున్నది. అందరం కలిసి పని చేయాలని ఆశించామని, అయితే




కాంగ్రెస్ అనాసక్తి ఇందుకు ఆటంకమైందని నితీష్ స్పష్టం చేశారు. ఆ పార్టీ తన ఎన్నికల అవకాశాలపైనే దృష్టి పెట్టడం వల్లనే పాట్నా సమావేశం తర్వాత 'ఇండియా' పనిలో పురోగమనం లోపించిందని తెలిపారు.

**ఖర్గే దాటవేతలు**

మల్లికార్జున ఖర్గే దీనిపై మాట్లాడకపోగా బిజెపిపై పోరాటానికి 'ఇండియా' కీలకమనీ, లోక్‌సభ ఎన్నికలలో 'ఇండియా'ను ముందుకు తీసుకుపోవడానికి తాము కట్టుబడి వున్నామని పవార్ తరహాలోనే జవాబిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో తాము బిజెపిని ముఖాముఖి ఢకొాడుతున్నందున దృష్టి అటు మళ్లించామని సమర్థించుకున్నారు. తాము ప్రధాన శక్తిగా వున్న చోట ఇతరులను కలుపుకుపోవలసిన బాధ్యత కాంగ్రెస్ నిర్వహించవలసిన అవసరం వుంటుంది. అది జరగడంలేదని ఖర్గే మాటలే స్పష్టం చేస్తున్నాయి. ఇదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీతో పంజాబ్ కాంగ్రెస్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ అయిదు రాష్ట్రాలలోనూ తను అనుకున్న విధంగానే పోటీలు నిర్ణయించుకోవడం తప్ప ఎలాంటి సమన్వయానికి ప్రయత్నించిన దాఖలాలు లేవు. అసలు కాంగ్రెస్‌లోనే పూర్తి ఏకాభిప్రాయం వున్నట్టు కనిపించదు. లౌకిక పార్టీలను కలుపుకుని పోవాలని రాహుల్ గాంధీ వంటివారు సూచించినా రాష్ట్రాలలో నాయకులు ఒప్పుకోలేదని హిందూ సంపాదకీయంలో వెల్లడించింది. భాగస్వామ్య పార్టీల నేతల వ్యక్తిగత పోకడలు ఐక్యతకు ఆటంకమవుతున్నాయని, ఇవే 2014లో మెజార్టీ మతవాదం విజయం సాధించడానికి కారణమైనాయనీ కూడా ఆ పత్రిక హెచ్చరించింది. బిజెపి విధానాలపై వ్యతిరేకత కీలకమైనా భాగస్వాముల మధ్య సమన్వయం కూడా కీలకంగా వుంటుదనీ, రాష్ట్రాల ఎన్నికల్లో పెరిగే విభేదాలు తర్వాత దశలోనూ ప్రభావం చూపిస్తాయని పేర్కొంది.

**బిజెపి బహుముఖ దాడి**

ప్రతిపక్షాల కూటమి పరిస్థితి ఈ విధంగా వుంటే మరోవంక బిజెపి ఎన్‌డిఎ సర్కారు సమస్త శక్తులతో యుక్తులతో దాడి పెంచుతున్నది. 'ఇండియా' అనేది నిజంగానే తమకు బలమైన సవాలు అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల ఒప్పుకున్నారు. ఇకపైన ఏ ఎన్నికనూ తేలిగ్గా తీసుకోవడానికి లేదని కింద నుంచి పై వరకూ నాయకత్వమంతా కలసి కట్టుగా పని చేస్తేనే ఫలితాలు సాధించగలమని ఆయనన్న మాట బిజెపిలో పరిస్థితికి ప్రతిబింబమే. ఆర్‌ఎస్‌ఎస్ కూడా ఈ ఎన్నికల నేపథ్యంలో మేథోమథన సదస్సులు నిర్వహించింది. గతవారం ఇదే శీర్షికలో చర్చించినట్టు త్రిముఖ వ్యూహంతో దాడి ప్రారంభించింది. ఎన్నికలు దగ్గరైన కొద్దీ మరింత తీవ్రంగా దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నది. నిజంగా ఇది విస్మరించరాని సవాలు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఫిబ్రవరి నుంచి జైలులో వుండగా ఇటీవలే సుప్రీం కోర్టు బెయిలు నిరాకరించింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఇ.డి నోటీసులు జారీ అయ్యాయి. ఆప్ మంత్రి అశిథి మాట్లాడుతూ ఆయనను అరెస్టు చేయాలన్నదే కేంద్ర బిజెపి పన్నాగమని ప్రకటించింది. జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత సొరేన్ ఇప్పటికే దర్యాప్తును ఎదుర్కొంటున్నందున ఆయననూ అరెస్టు చేస్తారని ఆమె సందేహం వెలిబుచ్చారు. తేజస్వి యాదవ్, మమతా బెనర్జీ, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బెహల్‌లతో పాటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌నూ తమిళనాడు నేత స్టాలిన్‌నూ కూడా ఏదో విధంగా కేసుల్లో ఇరికించి నిర్బంధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అరెస్టుల మాట ఎలా వున్నా ప్రతిపక్ష పార్టీలపైనా రాష్ట్రాలలో వాటి ప్రభుత్వాలపైన మాత్రం కేంద్రం వ్యూహాత్మకంగా దాడి తీవ్రం చేసింది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బెహల్... మహదేవ్ యాప్ అనే బెట్టింగ్ యాప్‌తో సంబంధం కలిగివున్నారనీ, రూ.450 కోట్లు ఆయనకు అందాయనీ ఇప్పుడు హఠాత్తుగా చర్యలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ మహదేవ్‌ను కూడా వదలిపెట్టలేదని ప్రధాని మోడీ ఎన్నికల సభలో ఎద్దేవా చేశారు. రాజస్థాన్ మంత్రులపైన కాంగ్రెస్ నాయకులపైన కూడా దాడులు, సోదాలు జరుపుతున్నారు. జల్ జీవన్ మంత్రిత్వ శాఖలో 20 వేల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయనీ వాటితో మంత్రి మహేష్ జోషికి సంబంధముందనీ హడావుడి మొదలెట్టారు. తెలంగాణ లోనూ కాంగ్రెస్‌కు సంబంధించిన వారిపై ఐ.టి దాడులు ఇప్పుడే మొదలెట్టారు. ఇవన్నీ కావాలని ఈ తరుణంలో బనాయిస్తున్నారనే విమర్శలు మార్మోగుతున్నాయి. నిజంగా అవినీతి ఆరోపణలుంటే తప్పక చర్యలు తీసుకోవచ్చు. కాని సరిగ్గా ఎన్నికల తరుణంలోనే కేవలం ప్రతిపక్షాల వారిపైనే ఒక్కసారిగా దాడి చేయడంలో రాజకీయ కుత్సితం దాచేస్తే దాగేది కాదు. దాడులు మాత్రమే గెలిపించలేవని తెలిసిన బిజెపి నేతలు రాజకీయంగానూ నష్టనివారణ చర్యలు మొదలెట్టారు. తాము బిసీల కుల గణనకు వ్యతిరేకం కాదని హెూంమంత్రి అమిత్ షా చెంపలు వేసుకున్నంత పని చేస్తున్నారు. కాకపోతే బాధ్యత గల పార్టీగా సమగ్రంగా చేయాలన్నదే తమ ఉద్దేశమని వివరణ ఇస్తున్నారు. అయితే ఇదే విషయమై ప్రధాని మోడీ మొన్న దసరా సందర్భంలోనే భిన్నంగా మాట్లాడటం దేశం మర్చిపోలేదు. కులగణన దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్న అర్థంలో ఆయన దాడి చేశారు. కానీ ఇండియాలో చాలా పార్టీలు కులగణనకు మద్దతివ్వడం, సుప్రీం కోర్టు కూడా బీహార్ సర్వే విడుదలకు అనుమతినివ్వడంతో బిజెపి వెనక్కు తగ్గక తప్పలేదు. అయోధ్య రామమందిరం కూడా తమ ఎజెండాలో చేర్చుకున్న బిజెపి నేతలు ప్రతి చోటా ఆ ప్రస్తావన తెస్తున్నారు. మిజోరాంలో అయితే మోడీ సభల్లో అయోధ్యకు యాత్రికులను కోటా ప్రకారం పంపడం ఒక వాగ్దానంలా మాట్లాడారంటే పరిస్థితి అర్థమవుతుంది. మైనార్టీలకు వ్యతిరేకంగా మాట్లాడుతూ మెజార్టీ మతస్తులను ఆకట్టుకునే ప్రయత్నం కూడా ఇందులో భాగమే. ఇదెక్కడ ప్రభావం చూపుతుందోననే భయంతో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ రామమందిరం బిజెపిది మాత్రమే కాదనీ తానూ లక్షన్నర విరాళం ఇచ్చానని చెప్పుకోవడం కొసమెరుపు. రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా పర్యటించి ఎలాగైనా గట్టెక్కాలని బిజెపి పథకాలు ఏ రూపం తీసుకునేది చూడవలసిందే.

**తెలంగాణలో ఏం జరిగింది ?**

ఇంత తీవ్రంగా మతతత్వ శక్తులు, కేంద్రం దాడి చేస్తుంటే కాంగ్రెస్ అందుకు దీటైన, విశాల విధానం చూపించలేకపోవడం దురదృష్టకరం. తెలంగాణలో ఆఖరి వరకూ ఆలస్యం చేసి వామపక్షాలకు ఒక్క సీటుతో సరిపెట్టాలని షరతు పెట్టింది. సిపిఐ చివరి నిముషంలో కొత్తగూడెం సీటులో కలసి పోటీ చేయడానికి, తర్వాత ఒక ఎంఎల్‌సి సీటు ఇచ్చేట్టు అంగీకారానికి వచ్చింది. మునుగోడులో స్నేహపూర్వక పోటీ అని సిపిఐ చెబుతున్నా కాంగ్రెస్ వద్దని వారించినట్టు సమాచారం. సిపిఎం తాను స్వంతంగా 24 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించింది. సిపిఐ సీట్లలో పోటీ పెట్టబోనని స్పష్టం చేసింది. ఇదే పరిస్థితి ఇతర రాష్ట్రాలలోనూ ప్రత్యక్షమైంది. రాజస్థాన్‌లో 17 చోట్ల పోటీ చేస్తున్నది. 'ఇండియా' వేదిక పరిమితులపై సిపిఎం గతంలోనే స్పష్టమైన వైఖరి తీసుకున్న సంగతి గుర్తుండే వుంటుంది. ఇదొక కూటమి గానీ, వ్యవస్థ గానీ కాదని, లౌకిక శక్తుల వేదిక మాత్రమేనని ప్రకటించింది. సమన్వయ కమిటీలోనూ చేరబోనన్నది. జాతీయ ప్రాంతీయ పాలక లౌకిక పార్టీల ఊగిసలాటలు, మతతత్వంపై నిరంతర పోరాటానికి ఒక ఆటంకంగా వున్నాయనేది వాస్తవమని కాంగ్రెస్ చర్యలు నిరూపిస్తున్నాయి. అయినా విశాల ప్రాతిపదికన లౌకిక విధానాల రక్షణ కోసం ముందుకు సాగాలనడంలో సందేహం లేదు. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆ దిశలో ముందడుగు వేయాలని ఆశిద్దాం.

## పక్షుల నీటి జాడ

రేపు రాసే కవిత్వం కోసం
ఈవాళ నిద్రపోను
రాసిన కవిత్వం ఎవరిదైనా
ఏ క్షణమూ తప్పి పోనీయను
అది నన్ను బతికించే తోవ
పక్షులు ఏ నీటి జాడని వెతుకుతాయో
అది పసికట్టే వేటకాడ్ని
చేపలు పట్టే కాలాన్నీ, గాలాన్నీ
పలక మీద దిద్దుకొనే పిల్లవాడిని!

క్షమించండి నన్ను
మీ కవిత్వం కోసం నావి
ఎన్ని వెతుకులాటలో
అందులో కవిత్వం లేకపోతే
ధర్మామీటరులాగ రీడింగ్
చూపించే వెర్రివాడిని

చాలామంది కవులకి
నేనంటే అందుకే కోపం ..!
వాడుకొనే వాళ్ళకి
మన్నికైన తివాచీని!
నాకుగా నేను కవిత్వం రాయను
అది వచ్చి వాలవల్సిందే!
ఏ ఋతువులో అయినా
ఏ క్షణంలో అయినా
పక్షిలా ఏదో పాడుకొనే
సంచారిని నేను ...
నా గూటిలో ఎన్ని
సంక్షోభాల్ని పొదిగానో!

చాలు ఈ రాత్రిని తాగి
నా చషకం మీ కోసం దాచిపెట్టి పోతాను!

– సాగర్ శ్రీరామకవచం



# మల్కాజ్ గిరి నియోజకవర్గం కాస్ట్లీయస్ట్ ...

హైదరాబాద్, నవంబర్ 6, : హైదరాబాద్ నగరంలో అతి పెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి. ఇప్పుడు ఈ నియోజకవర్గం నుంచి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలోనే అతి ఖరీదైన ఎన్నికగా దీన్ని భావిస్తున్నారు. నియోజకవర్గం పరిధి ఎక్కువగా ఉండటం, ఓటర్ల సంఖ్య కూడా అధికంగా ఉండటం ఒక కారణమయితే... పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులిద్దరూ కోటీశ్వరులే. అందుకే ఇక్కడ రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులు డబ్బులు వెదజల్లుతారు. ఇక్కడ ఓటుకు ఎంత పలుకుతుందో అంతలో సగమే




మిగిలిన నియోజకవర్గాల్లో ఉంటుందని రాజకీయ పండితులు సయితం అంగీకరిస్తున్న విషయం. ఎవరూ తగ్గేదేలే అన్నట్లు వ్యవహరిస్తుండటంతో ప్రచారం నుంచి అన్ని రకాలుగా ఇక్కడ ఖరీదుగానే కనిపిస్తుంది. తెలంగాణలో అన్నింటికంటే ఫలితం చివర వచ్చేది కూడా ఈ నియోజకవర్గమే. ఎందుకంటే అన్ని ఈవీఎంలను లెక్కించాల్సి ఉంటుంది. ప్రచారం ముమ్మరం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి... మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పోటీ చేస్తున్నారు. ఆయన మొన్నటి వరకూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. తొలి విడతలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన పేరును ప్రకటించారు. అయితే తన కుమారుడికి మెదక్ సీటు ఇవ్వలేదన్న ఏకైక కారణంతో ఆయన పార్టీని వదిలేసి వచ్చారు. కాంగ్రెస్ తో ముందుగానే ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. అనుకున్నట్లే ఆయన కుటుంబానికి కాంగ్రెస్ రెండు స్థానాలు ఇచ్చింది. ఒకటి మల్కాజ్ గిరిలో తనకు, రెండోది మెదక్ లో తన కుమారుడు రోహిత్ కి సీటును ఖరారు చేసింది. అందరూ షర్మిలలా ఉంటారా...? ప్రతిష్టాత్మకంగా తీసుకుని... మైనంపల్లి హన్మంతరావు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎలాగైనా మరోసారి తాను గెలవాలని భావిస్తున్నారు. అందుకు అవసరమైన డబ్బును ఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా తక్కువేమీ కాదు. ఆయన మంత్రి మల్లారెడ్డి అల్లుడు. వందల కోట్ల సంపదకు అధిపతి. ఈ ఎన్నికలో గెలవాలని కేసీఆర్ మల్లారెడ్డికి టార్గెట్ గా పెట్టారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి కూడా అన్ని రకాలుగా డబ్బులు ఖర్చు చేసేందుకు ఏ మాత్రం వెనకాడటం లేదు. మంత్రి మల్లారెడ్డి కూడా మల్కాజ్ గిరిని ప్రెస్టేజియస్ గా తీసుకున్నారు. మైనంపల్లిని ఓడించగలిగితేనే మరోసారి తనకు కేసీఆర్ కేబినెట్ లో బెర్త్ లభిస్తుందన్న సమాచారంతో ఆయన అల్లుడి కోసం ఎంత డబ్బును వెదజల్లడానికైనా రెడీ అంటున్నారు. ఒకసారి మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి వెళితే రెండు పార్టీలకు చెందిన అభ్యర్థుల ఫ్లెక్సీలు, ప్రచారాన్ని చూస్తేనే వారు ఎంత సొమ్మును ఖర్చు చేస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. జనసేన ఆ సీట్లలో పోటీ చేయడం గ్యారంటీ అతి పెద్ద నియోజకవర్గంతో పాటు... మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, మౌలాలి, వినాయక్ నగర్, కాకతీయ నగర్, తూర్పు ఆనందబాగ్, గౌతమ్ నగర్, నేరేడ్‌మెట్, సైనిక్ పురి, ఆల్వాల్, యాప్రాల్, మచ్చ బొల్లారం వంటి ప్రాంతాలున్నాయి. ఈ ప్రాంతల్లో పేదలు అధికంగా నివసిస్తుంటారు. వీరి ఓట్లను కొనుగోలు చేయడానికి రెండు పార్టీల అభ్యర్థులు ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టారన్న ప్రచారం జరుగుతుంది. ఇంటిలో ఐదు ఓట్లు ఉంటే చాలు పాతికవేలుతో పాటు వారు కోరిన ఫ్రిడ్జ్ లేదా కలర్ టీవీ వంటి వాటిని కూడా ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అందులో నిజానిజాలు ఎంత ఉన్నప్పటికీ తెలంగాణలోనే అతి ఖరీదైన ఎన్నిక మల్కాజ్ గిరి అని చెప్పక తప్పదు. ఈ నియోజకవర్గంలో బీజేపీ నుంచి ప్రముఖ న్యాయవాది రామచంద్రరావు పోటీ చేస్తున్నారు. మరి చివరకు ఎవరిది గెలుపు అనేది చివర వరకూ చెప్పలేమంటున్నారు.

## భారీగా పెరిగిన విదేశీమారక ద్రవ్య నిల్వలు


ముంబై, నవంబర్ 6, : దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖీఃఎ) రిలీజ్ చేసిన రిపోర్ట్ ప్రకారం... అక్టోబర్ 27, 2023తో ముగిసిన వారంలో, విదేశీ నగదు 2.57 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో మొత్తం ఫారెక్స్ ఖజానా 586.11 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంతకుముందు వారంలో, విదేశీ మారక నిల్వలు 583.53 బిలియన్ డాలర్లకు తగ్గాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం ఈ డేటాను విడుదల చేసింది. డేటా ప్రకారం, విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా పెరిగాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు 2.303 బిలియన్ డాలర్లు పెరిగి 517.504 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఫారిన్ కరెన్సీ అసెట్స్ అంటే.. విదేశీ మారక నిల్వల్లో ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి అమెరికాయేతర కరెన్సీ యూనిట్ల విలువలో పెరుగుదల లేదా తరుగుదల విలువ. అమెరికన్ డాలర్ల రూపంలో ఈ విలువను చెబుతారు. ఈ వారంలో ఆర్‌బీఐ దగ్గర బంగారం నిల్వలు మరోమారు పెరిగాయి. ఆర్‌బీఐ గోల్డ్ ఛెస్ట్ 499 మిలియన్ డాలర్లు పెరిగి 45.92 బిలియన్ డాలర్లకు రీచ్ అయింది. ాఆఖీలో 15 మిలియన్ డాలర్లు తగ్గాయి. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్‌లో డిపాజిట్ చేసిన నిల్వలు 208 మిలియన్ డాలర్ల తగ్గుదలతో 4.77 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ మళ్లీ 2 పైసలు తగ్గి స్వల్పంగా బలహీనపడింది. కరెన్సీ మార్కెట్‌లో ఒక డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.28 వద్ద ముగిసింది. ఈ వారంలో, డాలర్‌తో రూపాయి ఎక్స్ఛేంజ్ వాల్యూ రికార్డు స్థాయిలో తగ్గింది, రూపాయి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 83.33కి పడిపోయింది. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు కరెన్సీ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొన్ని వారాలుగా, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదార్లు ఈక్విటీ మార్కెట్‌లో అమ్మకాలకు దిగడం వల్ల దేశంలో విదేశీ మారక నిల్వలు క్షీణించాయి. ఈ వారం మార్కెట్ కొంత తేరుకుంది. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల కారణంగా ఈ వారం మార్కెట్ బుల్లిష్‌గా ఉంది. దీంతో దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు మెరుగుపడ్డాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలు 2021 అక్టోబర్ నెలలో అత్యధిక స్థాయికి, 645 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది, ఆల్ టైమ్ హై రికార్డ్. అప్పటి నుంచి ఖీఃఎ వద్ద విదేశీ మారకద్రవ్య నిల్వలు తగ్గుముఖం పట్టాయి. 2022 సంవత్సరం ప్రారంభంలోనూ, మన దేశ విదేశీ మారక నిల్వలు 633 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వివిధ ప్రతికూల కారణాల వల్ల విదేశీ పెట్టుబడిదార్లు భారత్‌లోని తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకుని డాలర్ల రూపంలో ఆ డబ్బును వెనక్కు తీసుకెళ్లారు. ఏ దేశంలోనైనా, సౌకర్యవంతమైన స్థాయిలో ఉండే విదేశీ మారక నిల్వలు ఆ దేశ ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతాయి. విదేశీ మారక నిల్వల్లో క్షీణతను ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ఒత్తిడిగా చూడాలి. నిల్వలు పెరుగుతుంటే, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలపడుతున్నాయని భావించాలి.

## ఉప్పల్లో రూ 37.5 లక్షల విలువైన డ్రై గంజాయి హాష్ ఆయిల్ పట్టివేత



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు రూ 37.5 లక్షలు విలువైన డ్రై గంజాయి, హాష్ ఆయిల్ ను పట్టుకున్నారు, వివరాల్లోకెళ్తే ఎస్ హెచ్ ఓ ఉప్పల్ డిటిఎఫ్ మల్కాజ్గిరి మరియు ఎస్ టి ఎఫ్ బృందం రూట్ వాచ్ చేస్తుండగా సోమవారం నాడు ఇద్దరు వ్యక్తులు జుపిటర్ వాహనం నందు హబ్సిగూడ చౌరస్తాలో ప్రయాణిస్తుండగా అనుమానం వచ్చి వారిని తనిఖీ చేయగా వారు వద్ద అక్రమంగా తరలిస్తున్న డ్రై గంజాయి , హాష్ ఆయిల్ కనుగొని వారిని పట్టుకోవడం జరిగిందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు, వీరు వద్ద నుండి సుమారు 30 లక్షల విలువైన 6 కేజీల హాష్ ఆయిల్ మరియు 30 కేజీల డ్రై గంజాయి దీని విలువ మార్కెట్లో ఏడున్నర లక్ష ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు , సురేష్ వరప్రసాద్ అని ఇద్దరు నిందితులు ఏవోబి నుండి ఇవి తీసుకొచ్చి హైదరాబాదులో విక్రయించేందుకు తరలిస్తుండగా వీటిని పట్టుకున్నట్టు వారు తెలిపారు నిందితుల నుండి డ్రై గంజాయి హాష్ ఆయిల్ ని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులో తీసుకొని వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు, ఈ దాడుల్లో పాల్గొన్న అధికారులు డి.అరుణ్ కుమార్, డిపిఇఒ, మల్కాజిగిరి, బి. ముకుంద్ రెడ్డి, ఏపీ%ఒ% ఈఎస్, మల్కాజిగిరి, ఎస్ చంద్ర శేఖర్ గౌడ్, పి%ఒ% ఈ ఐ ఎస్ హెచ్ ఓ ఉప్పల్ మరియు భరత్ భూషణ్, పి%ఒ% ఈ ఐ / డిటిఎఫ్ మల్కాజిగిరి, ఎండి ఏం చెప్పాలి. అబ్దుల్ జబ్బార్, పి%ఒ% ఈ ఎస్ ఐ, ఎస్ హెచ్ ఓ ఉప్పల్, శ్రీనివాసులు, పి%ఒ% ఈ ఎస్ ఐ, ఎస్ హెచ్ ఓ ఉప్పల్, ధనరాజ్, పి%ఒ% ఈ ఎస్ ఐ,, డిటిఎఫ్ మల్కాజిగిరి మరియు ఉప్పల్ ఎస్ హెచ్ ఓ సిబ్బంది.

# కాంగ్రెస్ కామారెడ్డిలో స్కెచ్



నిజామాబాద్, నవంబర్ 6, :తెలంగాణ ఎన్నికల రాజకీయం రంజుగా మారుతోంది. బీఆర్ఎస్ వర్సస్ కాంగ్రెస్ పోటీ ఇప్పుడు కొత్త టర్న్ తీసుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సారి రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. ఇదే సమయంలో గజ్వేల్ నుంచి ఈటల..కామారెడ్డి నుంచి రేవంత్ రెండో స్థానంగా కేసీఆర్ పైన పోటీకి దిగుతున్నారు. కేసీఆర్ పై పోటీకి రేవంత్ కు పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయం వెనుక భారీ స్కెచ్ ఉంది. గురి కుదిరితే సంచలనం నమోదవుతుందని పార్టీ అంచనా వేస్తోంది. కేసీఆర్ వర్సస్ రేవంత్: తెలంగాణ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. తన సొంత నియోజకవర్గం గజ్వేల్ తో పాటుగా కామారెడ్డి నుంచి బరిలోకి దిగుతున్నారు. కేసీఆర్ పైన పోటీకి బీజేపీ నుంచి గజ్వేల్ బరిలో మాజీ మంత్రి ఈటల దిగుతున్నారు. దీంతో పాటుగా తన నియోజక వర్గం హుజూరాబాద్ నుంచి పోటీ చేస్తున్నారు. అయితే, అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ ను ముఖ్య మంత్రి పైన పోటీకి దింపాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. అక్కడ సీటు ఆశిస్తున్న షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్ ఖరారు చేసింది. ఈ నెల 10న కర్ణాటక సీఎం సిద్దరామయ్య కామారెడ్డిలో పార్టీ బహిరంగ సభలో పాల్గొంటారు. బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారు. అదే రోజున రేవంత్ కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాంగ్రెస్ కొత్త లెక్కలు: కామారెడ్డిలో సిట్టింగ్ ఎమ్మెల్యే కాదని కేసీఆర్ బరిలో నిలిచారు. రెండు నియోజకవర్గాల్లో గెలిస్తే ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కేసీఆర్ కొనసాగుతారనే దాని పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గజ్వేల్ తో తన అనుబంధం కొనసాగుతుందని కేసీఆర్ స్పష్టత ఇచ్చారు. ఇదే సమయంలో కేసీఆర్ పైన రేవంత్ ను పోటీకి దింపాలనే కాంగ్రెస్ నిర్ణయం వెనుక భారీ వ్యూహమే కనిపిస్తోంది. కేసీఆర్ ను ఢీ కొట్టటం ద్వారా రేవంత్ ఇమేజ్ పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. నియోజకవర్గంలో ఉన్న సామాజిక సమీకరణాల్లో భాగంగా అక్కడే బీసీ డిక్లరేషన్ విడుదలకు కాంగ్రెస్ నిర్ణయించింది. కామారెడ్డి నుంచి గతంలో గెలిచిన షబ్బీర్ అలీ వంటి ప్రముఖ మైనార్టీ నేతను ఓడించేందుకు కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని..అక్కడ మైనార్టీ నేత ఓడి పోకుండా మరో నియోజకవర్గానికి మార్చి..అక్కడ రేవంత్ పోటీకి దిగటం ద్వారా అక్కడి పరిస్థితులను సానుకూలంగా మలచుకోవాలనేది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. కామారెడ్డి నుంచి తొలుత బీజేపీ అభ్యర్దిగా ఎంపీ అర్వింద్ పేరు ప్రచారంలోకి వచ్చింది. ఆ తరువాత అభ్యర్దుల ప్రకటనలో మారింది. దీంతో, కాంగ్రెస్ వ్యూహం మార్చింది. బీసీ ఓట్ బ్యాంక్ పైన అక్కడ గురి పెట్టింది. గురి కుదిరితే పూర్తి అనుకూలంగా మారుతుందని లెక్కలు వేస్తోంది. ఇదే సమయంలో షబ్బీర్ అలీని నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీకి ఒప్పించింది. అక్కడ పెద్ద సంఖ్యలో మైనార్టీ ఓట్లు ఉన్నాయి. దీంతో, అక్కడ షబ్బీర్ అలీకి గెలుపు సునాయాసంగా భావిస్తున్నారు. ఇటు రేవంత్ కొడంగల్ తో పాటుగా కామారెడ్డిలో పోటీ చేయటం ద్వారా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల్లో తానే నేరుగా కేసీఆర్ ను ఢీ కొడితే కేడర్ లో జోష్ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో పాటుగా కేసీఆర్ కు గెలుపు కష్టతరం చేయాలనేది వ్యూహం. దీని ద్వారా మొత్తంగా ఆ ప్రాంతం పైన ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సమీకరణాలతో కామారెడ్డిలో కేసీఆర్ వర్సస్ రేవంత్ పోటీ ఆసక్తి కరంగా మారుతోంది.

## రాజ్యాధికారం,సామాజిక న్యాయమే బ్లూ ఇండియా పార్టీ లక్ష్యం...

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ బడుగు బలహీనవర్గాల రాజ్యాధికారం, సామాజిక న్యాయమే లక్ష్యంగా బ్లూ ఇండియా పార్టీని స్థాపించినట్టు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ తెలియజేశారు. గత 70 ఏళ్లుగా అగ్రకులాల రాజ్యాధికార దురహంకారానికి అన్యాయానికి గురికాబడుతున్న బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ లకు రాజ్యాధికారం లభించే విధంగా కృషి చేస్తూ జనాభా దామాషా ప్రకారం వారికి తమ పార్టీ వార్డు స్థాయి నుండి ఎంపీ స్థాయి వరకు అవకాశాల రూపకల్పన చేసినట్టు తెలిపారు. తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు గాను ఎన్నికల బరిలో దాదాపు 30 మంది అభ్యర్థులను తమ పార్టీ పోటీలో ఉంచ బోతున్నట్లు, పదిమంది అభ్యర్థులను మొదటి లిస్టులో ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఏ విధమైన ఒత్తిడిలకు లోను కాకుండా తమ స్వీయ భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని బీసీలను బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారం దిశగా అవకాశాలను కల్పిస్తున్న తమ పార్టీని ఎన్నికలలో బలపరచాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కమ్మెట భూపాల్, విట్టల్ రాథోడ్,బానోత్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.






















# దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి
# కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకొద్దాం: సీఎల్పీ బట్టి విక్రమార్క



మధిర రూరల్ నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలంలో అనేక గ్రామాలు కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో భాగంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి బండారి నరసింహారావు వారి ఆధ్వర్యంలో రామన్నపాలెం ఇనగాలి ములుగుమాడు తక్కెళ్ళపాడు అనేక గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీఆరు గ్యారెంటీలు పథకాలను ప్రజల్లో తీసుకొనికాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయం నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మూడోరోజు మధిర నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలో భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారానికి ప్రజలు ఘనమైన స్వాగతం పలికారుపెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు వందలాది బైక్లతో ర్యాలీ నిర్వహించి భట్టి జిందాబాద్.. భట్టి సీఎం అంటూ నినాదాలను హోరెత్తించారులిదారి పొడవున బంతిపూల వర్షం కురిపించి ప్రజలు, పార్టీ శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకున్నారు గ్రామంలో జరిగిన ఎన్నికల సభలో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు ఈ సందర్భంగాసిఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూబిఆర్ఎస్ కు ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు బందు చేస్తామని భయపెట్టి ఓట్లు వేయించుకునే పరిస్థితి తెలంగాణలో లేదు. దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తీసుకొస్తున్నది. ప్రజల సంపదని దోపిడి చేసి అత్యంత అవినీతి పరులుగా మారిన బిఆర్ఎస్ పాలకులుబిఆర్ఎస్ పాలకుల అవినీతి దోపిడి వల్లనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగలేదు రాష్ట్ర సంపద ప్రజలందరి పంచాలన్న రాహుల్ ఆకాంక్షలు నెరవేరుస్తాంప్రజల సంపద ప్రజలకు చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చుకోవాలి దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటు పడుతుందికాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు మాట్లాడడం విడ్డూరంగా ఉందిరాష్ట్ర రాబడి, బడ్జెట్పై ఆర్థిక లెక్కలు తెలిసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి రాష్ట్రంలో పుష్కలంగా ఆర్థిక సంపద ఉంది. ఆరు గ్యారెంటీల అమలుకు పాలకుల ఆర్థిక దోపిడిని ఆరికడితే చాలు. వాటిని అమలు చేయడం పెద్ద కష్టం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి దోపిడీకి తావులేదు. చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాంకాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలనే బిఆర్ఎస్ కాపీ కొట్టి మేనిఫెస్టోగా ప్రకటించిందికొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు ఉద్యోగాలు ఇవ్వలేదు. రైతులకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలే, సబ్సిడీ ఎరువులు ఇవ్వలే, మద్దతు ధర ఇవ్వలే, మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇవ్వలే, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే తొమ్మిది రకాల నిత్యవసర సరుకులకు మంగళం పాడిందిఅమ్మహస్తం పథకం అటక ఎక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వంమహిళలు పెళ్లీడు వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన రెండు లక్షల పదహారువేల రూపాయల బంగారు తల్లి పథకాన్ని చంపేసి బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తెచ్చి లక్ష రూపాయలు మాత్రమే ఇవ్వడం దౌర్భాగ్యం. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీలను అర్హత కలిగిన ప్రతి ఇంటికి అమలు చేస్తాం6 గ్యారంటీల అమల్లో ఎలాంటి పక్షపాతం ఉండదు. కాంగ్రెస్ కి కుంచిత మనస్తత్వం లేదు. అన్ని పార్టీల వారికి ఇస్తాం కాంగ్రెస్ అందరి ప్రభుత్వముగా ఉంటుంది. 6 గ్యారెంటీలతో పాటు రైతు, మహిళ, దళిత, గిరిజన, మైనార్టీ, బలహీన వర్గాల డిక్లరేషన్లు మేనిఫెస్టోలో పొందుపరిచి వాటిని కూడా అమలు చేస్తాంమధిర నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగింది తప్పా. బిఆర్ఎస్ పాలనలో జరగలేదు. పది సంవత్సరాలు అవుతున్న ఎర్రుపాలెం మండలానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టు ఇవ్వలే, ఇండ్లు కట్టించలే, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలే, కనీసం రోడ్లను వెడల్పు చేయలేఏళ్ల తరబడి వేచి చూస్తున్నా వితంతువులకు పెన్షన్లు ఇవ్వలే జాలుముడి కాలువను కట్టింది కాంగ్రెస్. కట్టలేరు ప్రాజెక్టును ఆధునికరించింది కాంగ్రెస్. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కొత్త రోడ్లు బడులు నిర్మాణం జరిగింది వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి. బండారు నరసింహారావు శ్రీనివాసరెడ్డి కడియం శీను మల్లెల లక్ష్మణరావు కృష్ణారావు కృష్ణారెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# నందినీ విక్రమార్క, సూర్య విక్రమాదిత్య బోనకల్ మండల ఎన్నికల ప్రచారం




మధిర రూరల్ నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో బోనకల్ మండలంలో అనేక గ్రామాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని సెల్పీ భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని కుమారుడు సూర్య విక్రమాదిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, చిరునోముల గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ ఎన్నికల్లో గెలువాల్సింది దొరలు కాదు. ప్రజలు గెలవాలి. మధిర ఓటుతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చేటువంటి అవకాశాన్ని కల్పించండి. మీరు వేసిన ఓటుతో మధిర ప్రజల గౌరవాన్ని భట్టి విక్రమార్క మరింత పెంచుతారుఆదివారం మండలం లోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, చిరునోముల గ్రామాల్లో మల్లు నందిని విక్రమార్క,మల్లు సూర్య విక్రమాదిత్యలు కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య జరుగుతున్న ఎన్నికల సంగ్రామంలో ప్రజల సంపద ప్రజలకు చెందాలంటే ప్రజల తెలంగాణ గెలువాలన్నారు. తెలంగాణ ప్రజల కలలను కల్లలుగా చేసిన బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతం లో పడేసి ప్రజల ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బతుకులు బాగుపడతాయని రాష్ట్ర ప్రజలు కలలుగన్నారనీ కానీ అవి ఇప్పటి వరకు నెరవేరలేదనీ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారు తెలంగాణలో ప్రజల ప్రభుత్వం గెలవాలని స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చడం,భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని తెలిపారు. మహిళలకు 500 రూపాయలకే సిలిండర్, ప్రతినెల మహిళలకు 2,500 వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం ఇవన్నీ కలిపి నెలకు 5000 రూపాయల వరకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ప్రకటించిందనీ తెలిపారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామనీ అన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 ఆర్థిక సాయం చేస్తామనీ,చదువుకునే యువతకు ఐదు లక్షల క్రెడిట్ కార్డు,పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయ లకు పెంచుతామని అన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్స్ వరకు ఉచితంగా కరెంటు అందిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఈ ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రుణమాఫీ తో పాటు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మల్లికార్జున ఖర్గే గారు ప్రకటించిన డిక్లరేషన్స్ మేనిఫెస్టోలో పొందుపరిచి అమలు చేస్తామని అధికారులు మాట్లాడుతుంటే కాంగ్రెస్ ఏమి చేయలేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం వారి అవగాహన రాహిత్యంమని అన్నారు. అనంతరం సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క అభివృద్ధి చేసిందా? అంటు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మధిర నియోజక వర్గం అభివృద్ధి చెందిందనీ అన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లు పొందడం తప్ప మధిర నియోజకవర్గానికి బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదాని ఎద్దేవా చేశారు. మధిర ప్రజలు వేసిన ఓట్ల వల్ల భట్టి విక్రమార్క గారు సిఎల్పీ లీడర్ అయ్యారాని. రాష్ట్రంలో 1365 కిలోమీటర్లు పాదయాత్ర చేసరని గుర్తు చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనం, ప్రజలు ఇచ్చిన బలంతో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిని తీర్చ దాంట్లో కీలకంగా ఉండబోతున్నారని సూర్య విక్రమాదిత్య అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించి పాలించే వారిగా భట్టి గారు ఉంటా రాని లేదా పరిష్కరించడానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాడిగానైన ఉంటారని అన్నారు. ఈ రెండు లేని వాళ్ళు ఇక్కడ ఉంటే ఏంటి? లేకుంటే ఏంటి? అంటూ ప్రజలకు తెలిపారు. దళిత బంధు పథకం గురించి ఎనక ముందు తెలియని వారు మాట్లాడితే ఎట్లా అని అన్నారు. దళిత మహిళ మరియమ్మ లాకప్ డెత్ కేసులో పోరాడితే భట్టి విక్రమార్క గారు పోరాటం చేస్తే వచ్చింది దళిత బంధు పథకం వచ్చిందని గుర్తు చేశారు. మధిర నియోజకవర్గాన్ని ఎప్పుడు పతాక శీర్షికలో ఉంచుతారనీ,మధిర పౌరుషం, గౌరవాన్ని భట్టి విక్రమార్క గారు ఎక్కడ తగ్గించలేదనీ తెలిపారు. ఓటు వేసి గెలిపించిన మధిర ప్రజలగౌరవాన్ని మరింత పెంచుతారని. మధిర ఓటు వల్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తులో మార్పు తీసుకొస్తారని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మల్లి అధికారంలోకి వస్తుందనీ అన్నారు. మధిర నియోజకవర్గంలో అధికార పార్టీ డిపాజిట్ గల్లంతవ్వాలి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టి విక్రమార్క గారిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అమలు చేసి చూపిస్తుందినీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు,శాస్త్రి,కర్నాటి రామ కోటేశ్వరరావు, సర్పంచులు యర్రంశెట్టి సుబ్బారావు, ములకారాపు రవి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యూత్ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పుప్పాల వెంకటేశ్వర్లు



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ సాయిరాం నగర్ కాలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ ప్రాధమిక సభ్యతవ్వనికి రాజీనామ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యునిగా, ఎన్ఎస్ యుఐ ఉపాధ్యక్షులుగా, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శిగా, మేడ్చల్ జిల్లా టిపిసిసి, ఓబిసి ఉప్పల్ నియోగకవర్గం చైర్మన్ గా కొనసాగుతున్నానని అన్నారు. గతంలో రెండు సార్లు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ టికెట్ అడిగిన, కష్టపడినా వ్యక్తికి ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ లో ఓబిసి లకు నాయ్యం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఓబిసి ఉప్పల్ నియోగకవర్గం చైర్మన్ కు, కాంగ్రెస్ పార్టీ ప్రాధమిక సభ్యతవ్వనికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఈ రాజీనామా పత్రాన్ని గాంధీ భవన్, ఓబీసీ డిపార్ట్మెంట్ కు ఫ్యాక్స్ ద్వారా పంపించానని తెలిపారు.

## బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం:ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. హబ్సిగూడలోని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి నివాసంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ ఎన్నికల ఇన్చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ కార్యవర్గ ,శ్రేణులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పెట్టిన (టిఆర్ఎస్) బిఆర్ఎస్ పార్టీలో ఉన్నాను, పార్టీకి కట్టుబడి ఉంటాను, ఉప్పల్ ను అభివృద్ధి చేశాను మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. అధిష్టానం నిర్ణయం మేరకు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణ రాజు, బొంతు శ్రీదేవి ,జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పాజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బేతి స్వప్న రెడ్డి, సీనియర్ నాయకులు సాయిజన శేఖర్, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, డప్పు గిరిబాబు, పల్లకిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, డాక్టర్ బి.వి చారి, ఎండి ముస్తాక్ ,వేముల సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు గరిక సుధాకర్ బద్దం భాస్కర్ రెడ్డి, లేతకుల రఘుపతి రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, వేముల మారయ్య, వనంపల్లి గోపాల్ రెడ్డి, జే. ప్రభాకర్ రెడ్డి, శైలేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాల్రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కార్యవర్గ, శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై భారీ చేరికలు



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ నుండి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మి, చిల్కానగర్ డివిజన్, బీరప్ప గడ్డ బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ముదిరాజ్ అధ్వర్యంలో భాను గౌడ్ వారి అనుచరుగణం యువత 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓటు వేస్తే అరాచకాల ఆహ్వానం పలికినట్లే



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి కాంగ్రెస్ కు ఓటు వేస్తేఅరాచకాల ఆహ్వానం పలికినట్లేనని తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు ప్రజా ఆశీర్వాద సభ ఎన్నికల ప్రచారంలో ప్రసంగించారు. యాలాల మండలం జుంటుపల్లి సమీపంలో మండలంలోని సీతా రాముల స్వామి ఆలయంలో పూజ చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రెళ్ళగడ్డ తండా, జుంటుపల్లి, పగిడిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార లో పాల్గొని ప్రసంగించారు. ద్రోహులంతా ఏకమై రాక్షస రాజకీయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ కు ఓటు వేసే ఆగం కావద్దని అన్నారు. తాండూర్ ప్రాంత అభివృద్ధికి 1680 కోట్ల రూపాయలు ప్రాంతాన్ని అభివృద్ధి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తాండూర్ ప్రాంతం రైతులకు ప్రజలకు అందించారని తెలిపారు. రైతులకు దళితులకు మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు చేసి అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అధ్యక్షులు బాలేశ్వర గుప్తా, జడ్పిటిసి సంధ్యారాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్, భారత రాష్ట్రపతి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం రావు ఏఎంసి డైరెక్టర్ ముస్తఫా, మాజీ డైరెక్టర్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మళ్ళీ బి ఆర్ ఎస్ దే అధికారం :పొలిటికల్ గ్రాఫ్ సర్వేలో వెల్లడి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణలో మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రానున్నట్లు పొలిటికల్ గ్రాఫ్ సంస్థ తన సర్వేలో వెల్లడించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ సి ఈ ఒ కిరణ్ కుమార్ మండవ సర్వే గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ గత పదేళ్ల నుండి పలు అంశాలపై సర్వేలు నిర్వహిస్తున్నట్లు, ఈసారి రానున్న తెలంగాణ ఎన్నికల గురించి చేసిన సర్వే లో తమ సంస్థ ప్రతినిధులు తెలంగాణ వ్యాప్తంగా లక్షా ఇరవై ఐదు వేల శాంపిళ్లను సేకరించామని, అన్ని నియోజకవర్గాలలో ప్రజలను కలుస్తూ కొన్ని ప్రశ్నలను సంధించినట్లు ఆయన తెలిపారు. తమ సర్వే లో బి ఆర్ ఎస్ కు 73, కాంగ్రెస్ కు 35, బీజేపీ కి 4, ఎం ఐ ఎం కు 7 సీట్లు వచ్చే అవకాశం ఉందని,కెసిఆర్ ప్రభుత్వం బాలేదని 39 శాతం మంది చెప్పినా 40శాతం ఓటు షేరింగ్ తో బి ఆర్ ఎస్ అధికారంలోకి రానున్నదని,అదే విధంగా కాంగ్రెస్ కు 31.8, బీజేపీ 16.4, ఎం ఐ ఎం 3.2 శాతం ఓట్ షేరింగ్ జరగనున్నట్లు తమ సర్వే లో తేలిందన్నారు. ముఖ్యమంత్రి గా తెలంగాణ ప్రజలు కెసిఆర్ కు 31.9 శాతం, రేవంత్ రెడ్డి కి 14.5శాతం ప్రజలు మద్దత్తుగా నిలిచారని, పార్టీ లను ఆధారం చేసుకునే ఈ ఎన్నికలు ప్రజలు ఓట్లు వేయనున్నట్లు, నల్గొండ, ఖమ్మం లో మాత్రం కాంగ్రెస్ బి ఆర్ ఎస్ కంటే ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని, మిగతా అన్ని జిల్లాలలో బి ఆర్ ఎస్ దే ఆధిపత్యం ఉంటుందని ప్రజలు వెల్లడించినట్లు తమ సర్వేలో తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సంస్థ ప్రతినిధులు అరుణ్ కుమార్ , వంశీ కృష్ణ, దిలీప్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించండి.. మీ సేవకుడిగా పని చేస్తా: లింగాల కమల్ రాజ్



మధిర రూరల్ నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి లో జాలిముడి సిరిపురం వంగవీడు కృష్ణాపురం అనేక గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా కారు గుర్తుకే ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి మీ సేవకుడుగా నేను పని చేస్తాను అంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా దూసుకుని వెళ్తూ ప్రజల మధ్య ప్రచారం చేస్తూ నాకు ఓటేయండి అని అడుగుతున్న లింగాల కమల్ రాజు మండలం పరిధిలో అనేక గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నకొండబాల కోటేశ్వరరావు హాజరై అనేక గ్రామాల్లో నాయకులు ప్రజలను కలుస్తూకారు గుర్తుకు ఓటేసి ప్రజల్లో ఉంటున్న లింగాల కమల్రాజును గెలిపించాలిఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి వేస్తే అన్ని గ్రామాల అభివృద్ధి చెందుతాయిసీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, గ్రామాలను గురించి ఆలోచించిన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందిఆసరా పింఛన్ 2016 రూపాయలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ది, అంతేకాకుండా 5000 రూపాయల వరకు విడతల వారీగా ఆసరా పెన్షన్ పెంచడం జరుగుతుందిఅధికారంలోకి రాగానే 400 రూపాయలకే గ్యాస్ ప్రతి పేద కుటుంబానికి రద్దు చేవడుతున్నాయిరైతులకు రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా కల్పించే సౌకర్యాన్ని మళ్ళీ అధికారకు రాగంలోనే ప్రవేశపెడతారుజిల్లా పరిషత్ చైర్మన్గా పదవి పొందిన నాటినుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గలో చేపట్టారు. కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదవారు ఇంటి ఆడబిడ్డలకు లక్ష 16 వేల రూపాయలను ఇస్తుంది.ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళల ప్రసవిస్తే కెసిఆర్ కిట్టు రూపంలో 13 వేల రూపాయలు అందిస్తుంది. వారు చదువుకోవడానికి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూగ్రామానికి రాగానే హారతి ఇచ్చి స్వాగతం పలికిన అక్క చెల్లెమ్మలకు రుణపడి ఉంటానునేను ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను. చుట్టం చూపుగా వచ్చే నాయకులను ఇంటికి పంపించే బాధ్యత మీదే.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చిన వాడిని నేనునూటికి నూరు శాతం గ్రామంలో అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగాయి హైదరాబాద్ కావాలా మధిర కావాలా తేల్చుకునే బాధ్యత మీదేఒక్కసారి అవకాశం ఇవ్వండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాను.నవంబర్ 30 వ తారీకు జరిగే ఎన్నికల లో కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీ సేవకుడిగా పని చేస్తాను ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావూరి శ్రీను భాస్కర్ రెడ్డి అరి శ్రీను చావా వేణు పలువురు గ్రామ సర్పంచులు వార్డు కౌన్సిలర్లు బిఆర్ఎస్ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా 230 ధాన్యం కొనుగోలు కేంద్రాలు..

**తల్లాడలో ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్..**



తల్లాడ, నవంబర్ 6 (ప్రజాపాలన న్యూస్): తల్లాడలోని సొసైటీ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. తాలు, మట్టి పెల్లలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. జిల్లాలో తొలిసారిగా తల్లాడ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రైతులకు రెండు రోజుల్లోనే డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 230 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రైన్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, డిఆర్డిఏ పిడి విజయచందన, సివిల్ సప్లై అధికారులు గంటా శ్రీలత, తహసిల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్ ఎంపీడీవో శ్రీదేవి, సొసైటీ సీఈవో నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :చిలుకానగర్ డివిజన్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా వలసలు. బీజేపీకి గుడ్ బై చెప్పి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ క్యాడర్. రాబోయేది కాంగ్రెస్ సర్కారేనని, ఉప్పల్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం పరమేశ్వర్ రెడ్డి అని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి చేరుతున్నట్లు ప్రకటించారు. వీరి రాక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉప్పల్ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మేనిఫెస్టోలోని వాగ్దానాలను అమలు చేస్తుందని అన్నారు.

## భగీరథ కార్మికుల 3 నెలల వేతనాలు చెల్లించాలి

**సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్**



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 6 (ప్రజాపాలన,ప్రతినిధి) : మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సోమవారం ఎల్ఎన్టి కంపెనీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు 3 నెలల నుండి వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. ప్రతిసారి కార్మికులకు దసరా, దీపావళి, పండగలకు పస్తులు ఉంటున్నారని, కానీ వేతనాలు మాత్రం చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. ఎల్ అండ్ టి కంపెనీ యాజమాన్యం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకన్న, మిషన్ భగీరథ కార్మికులు బాలేస్, సురేష్, ప్రభాకర్, ప్రస్తుతం, వేణు, గౌతమ్,రమేష్, అనిల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలు చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తాం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి భూ కబ్జాలు చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని రానున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం అసైన్మెంట్ భూములు పిడిఎఫ్ ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ అభ్యర్థి మీ మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దెముల మండలంలోని బండపల్లి ,ఘాజీపూర్ ,ఇందూరువివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఆరు గ్యారెంటీలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతున్న డిసెంబర్ 9 తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే . కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతామని వారు గ్యారెంటీలను హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ కౌలు రైతుకు 12 వేల రూపాయలు రైతుకు 15 వేల రూపాయలు నిరుద్యోగులకు ఐదు లక్షల రూపాయలు విమానం కోసం ఐదు లక్షల రూపాయలు పథకాలను అమలు చేసి చూపిస్తామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, మహేష్ ,వెంకట తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పైన తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి




మంచిర్యాల టౌన్, నవంబర్ 06, ప్రజాపాలన : జిల్లా కేంద్రం లోని వికాస్ నగర్ లో స్ఫూర్తి సేవ సదన్ సంస్థ, ముస్త్యాల జోసఫ్ దాసరి సారిక ల ఆధ్వర్యం లో ఆదివారం ఆరోగ్య అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరోగ్య ప్రతినిధి గొట్టే రమ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలి అని ఆరోగ్యం పైన అవగాహన, పరిసరాల పరిశుభ్రత, దీర్ఘకాలిక వ్యాధులు, పెరటి తోట, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు, సేంద్రీయ కూరగాయలతో పిల్లలకు ఎంతో ఆరోగ్యం అని అన్నారు. అనంతరం జోసఫ్, సంస్థ కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ చేతుల మీదుగా కూరగాయల విత్తనాలు పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పిల్లలు వారి తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంట హనుమంతు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం



ఇబ్రహీంపట్నం నవంబరు 6 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం నోముల గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు గంట హనుమంతు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం జోరుగా సాగుతోంది అని కెసిఆర్ మేనిఫెస్టో లో ఉన్న పథకాలు ప్రజలకు అందుబాటులో వివరిస్తూ గడప గడపకు కరపత్రం పంచుతూ ఇంటింటికి తిరిగి మన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషి వల్ల అభివృద్ధి పనులు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు వివరిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నుండి అభివృద్ధి దిశలో ఉందని గ్రామ అధ్యక్షులు అన్నారు. ఈరోజు చూస్తే రోడ్లు సంక్షేమ పథకాలు రైతుబంధు దళిత బంధు కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ మహిళా కిట్టు డబల్ బెడ్ రూములు 24 గంటల విద్యుత్ గ్రామ గ్రామానికి అందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతకింది చక్రపాణి, నల్ల ప్రభాకర్, చింతకింది వీరేష్, పల్నాటి మైసయ్య, గంట విజయ్ కుమార్, మోకిల్ల బుచ్చిరెడ్డి , పల్నాటి యాదయ్య, పోలమోని విష్ణు, మంగళవారం ముత్తు, పిట్ల హరీష్, అల్లాటి శ్రీకాంత్, పల్లటి కిరణ్, పల్లటి సుధాకర్, చింతకింది జంగయ్య, పల్లటి శ్రీనివాస్, మల్లాటి వినోద్, కసరమోని యాదగిరి, పల్లటి కిరణ్, పొలమొని విష్ణు,పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ముదిరాజ్ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ బీఎస్పీ అభ్యర్థి చంద్రశేఖర్ ముదిరాజ్ తాండూరు ఆర్డీవో కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కార్యక్రమంలో డి సత్యమూర్తి నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్ రాజ్ ఉపాధ్యక్షుడు ఎస్ జగదీష్, నియోజకవర్గం నాయకులు ప్రభు కుమార్ అంజాద్ అలీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు బిఆర్ఎస్ కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి

**టి వి యు వి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్**



మంచిర్యాల బ్యూరో, (చెన్నూరు ), నవంబర్ 06, ప్రజాపాలన.: నిరుద్యోగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓటు ద్వారా ఓడించి అగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ అన్నారు. సోమవారం చెన్నూరు పట్టణ కేద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చాలా హామీలతో పాటు నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ 9 సంవత్సరాలు గడిచిన ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను, వారిపై గంపడాశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులను మోసం చేసిందని విమర్శించారు. ప్రకటనలు ఇచ్చినట్టే ఇచ్చి ప్రశ్నాపత్రాలను అమ్ముకోవడం, తమ వారితోనే కోర్టులో కేసులు వేయించి అడ్డుకోవడం జరిగిందని ఇది నిరుద్యోగుల యువత అంశాలపై నీళ్ళు చల్లారని ఆయన అన్నారు. దీంతో చాలామంది నిరుద్యోగ అభ్యర్థులు మనస్థాపానికి గురై ప్రాణ త్యాగాలు చేశారని వీటన్నింటికీ బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని పేర్కొన్నారు. అంతేకాకుండా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3016 చెల్లిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓటు హక్కు ద్వారా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని విద్యార్థులకు, నిరుద్యోగులకు వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు దుర్గం మల్లేష్, నాయకులు గణేష్ పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం



మధిర రూరల్ నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లినిడమానూరు సంధ్యలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లికరివేద దుర్గాభవానిలి హాజరయ్యారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గడపగడపకు వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భట్టి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలి అని కోరినారు.ఈ సందర్భంగా దుర్గ భవాని మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ మహిళల పక్షపాతి అని కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు లినిడమానూరు వంశీలి , లికరివేద రాంబాబులి , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లిరావిరాల సత్యనారాయణ, వార్డు సభ్యులు వెంకటమ్మ, జానపాటి విజయలక్ష్మి, గ్రామ పెద్దలు బండారు మల్లికార్జునరావు, జానపాటి పుల్లయ్య, జానపాటి శ్రీనివాసరావు, బండారు ఏడుకొండలు, చాపలమాడుగు జీవరత్నం, కుక్కమల్ల సునీల్ కుమార్లి తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో అయ్యరపు రమ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 149 వ బూతు లో మల్ రెడ్డి రంగారెడ్డి కూతురు రమ రెడ్డి ఓబీసీ ఇబ్రహింపట్నం అసెంబ్లీ ఛైర్మన్ సుబ్బారు పాండు, ఏ బ్లాక్ అధ్యక్షురాలు సుబ్బరు మల్లిక అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు గడప గడపకు కరపత్రం పంచుతూ కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా సాగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలంటూ రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయని నాడు ఇందిరమ్మ పాలనే నేడు మళ్లీ ముందుకు వస్తుందని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ గెలిపే ధ్యేయంగా కనబడుతోందని సుబ్బారు పాండు ముక్తకంఠంతో వెల్లడించారు. కెసిఆర్ అహంకార ధోరణికి ప్రజలు మార్పు కోరుతున్నారని రేపు జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు తత్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాల యాదగిరి, దాసరి మురళి కృష్ణ, మాదారి శ్రీనివాస్, దేవేంద్ర, లక్ష్మీపతి, భర్తకి సురేష్, ఏంజాల మహేష్, ప్రభాకర్ రెడ్డి, శోభారాణి, లావణ్య, జ్యోతి, కల్పన, పాల్గొన్నారు.

# వార్ 2' షూటింగ్ అప్పటి నుంచే ?



మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్స్ లో 'వార్ 2' ఫస్ట్ ప్లేస్ లో ఉంటుంది. ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ కలయికలో రాబోతున్న ఈ సినిమా షూటింగ్ పై ఇప్పుడు మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమా షూటింగ్ వచ్చే ఏడాది జనవరి చివరివారంలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీ షూటింగ్ ఆలస్యమవుతుందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని టాక్. 'దేవర' షూటింగ్ తర్వాత కొంచెం బ్రేక్ తీసుకుని, తారక్ ఈ ప్రాజెక్ట్ కోసం షూట్‌లో పాల్గొననున్నారట. ముందుగా ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ ల పై ఓ యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేస్తారని టాక్ నడుస్తోంది.మరి ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ కాంబినేషన్ అంటే.. బాక్సాఫీస్ షేక్ అయినట్టే. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర పై ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఇక వార్ 2 కథ విషయానికి వస్తే.. హృతిక్ రోషన్ పాత్రకు దీటుగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందట. ఇది ఇద్దరి స్నేహితుల కథ అని, అర్జునుడు – కృష్ణుడు లా కలిసి ఉన్న ఇద్దరు స్నేహితులు.. చివరకు శత్రువులు గా మారితే ఎలా ఉంటుంది ? అనే కోణంలో ఈ సినిమా సాగుతుందట. ఏది ఏమైనా వార్ 2 అనేది యాక్షన్ ఫిల్మ్. మరి యాక్షన్ ఫిల్మ్ లో ఎన్టీఆర్ ఏ రేంజ్ నటనతో ఆకట్టుకుంటాడో చూడాలి. నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# జైలర్ టీవీ ప్రీమియర్ కి సరికొత్త టైమ్ ఫిక్స్!





సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ జైలర్. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, తమిళ నాట బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ కి రెడీ అయిపోయింది. ఈ చిత్రం దీపావళి పండుగ సందర్భంగా బుల్లితెర ప్రేక్షకులను అలరించనుంది. నవంబర్ 12, 2023 న సాయంత్రం 6:00 గంటలకి ప్రముఖ టీవీ ఛానల్ అయిన జెమిని టీవీ లో ప్రసారం కానున్నట్లు గతంలో వెల్లడించడం జరిగింది. అయితే సాయంత్రం 6:30 గంటలకి ప్రసారం కానున్నట్లు తాజాగా వెల్లడించింది. రమ్య కృష్ణ, యోగి బాబు, మోహన్ లాల్, శివ రాజ్ కుమార్, జాకీ ష్రాఫ్, సునీల్, తమన్నా భాటియా తదితరులు ఈ చిత్రం లో కీలక పాత్రల్లో నటించారు. అనిరుద్ రవి చందర్ సంగీతం అందించిన ఈ చిత్రం బుల్లితెర పై ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

# భర్త చుట్టూ నెగెటివిటీపై ఆలియా



సామాజిక మాధ్యమాల్లో సెలబ్రిటీలు ఎదుర్కొనే ట్రోలింగ్ అంతా ఇంతా కాదు. వ్యక్తిగత జీవితాలపైనా శ్రుతి మించడం చూస్తున్నదే. అలియా భట్ – రణబీర్ కపూర్ ప్రేమాయణం, వివాహం సహా ఎన్నో వ్యక్తిగత విషయాల్లో గతంలో ట్రోలింగ్ ఎదురైంది. చాలా సోషల్ మీడియా కోపాన్ని ఈ జంట ఎదుర్కొన్నారు. కానీ వారు దాని గురించి ఎప్పుడూ తిట్టుకోరు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అలియా ఎక్కువగా తాను ఎదుర్కొంటున్న నిరంతర విమర్శల గురించి మాట్లాడింది. కొన్నిసార్లు తాను ట్రోలింగ్‌కు గురవుతున్నానని అంగీకరించిన అలియా, తాను అదృష్టవంతురాలిగా జీవితంలో ప్రతిదీ కలిగి ఉన్నందున దేని గురించి ఫిర్యాదు చేసే స్థితిలో లేనని చెప్పింది. ఆలియా మాట్లాడిన విషయాలను బట్టి పరిశీలకులు.. ఆలియా అస్పష్టంగా లేదని అంగీకరించారు. ఇటీవల మరింత కచ్చితంగా ప్రైవేట్ వ్యక్తిగా మారానని ఆలియా అదే సందర్భంలో పేర్కొంది. ప్రతికూల వ్యాఖ్యలకు ఎవరూ భయపడరు. బహుశా నేను కూడా ఆ కారణంగా మరింత ప్రైవేట్ వ్యక్తిని అయ్యాను. కానీ నేను ఎవరినీ తప్పు పట్టలేను. నా జీవితంలో నేను ఎప్పుడూ తిరిగి మాట్లాడలేదు లేదా నా గురించి మీరు ఇలా చెప్పలేరు! అని అనలేదు. కొన్నిసార్లు అబద్ధాలు–పూర్తి అబద్ధాలు–మాట్లాడారు. నేను ఎన్నడూ తిరిగి ఏమీ అనలేదు. ఎందుకంటే నేను ప్రవర్తించాలనుకునే మార్గం అది కాదని నేను నమ్ముతున్నాను అని ఆలియా అంది. అలియా భట్ కొన్నిసార్లు ఎదుటివారిని తప్పుగా అంచనా వేసే విధంగా మాట్లాడినందుకు చింతించానని అన్నారు. దీంతో లిప్‌స్టిక్ వివాదం గురించి ఆలియా పరోక్షంగా మాట్లాడిందని అభిమానులు భావించారు. గతంలో అలియా భట్ ఒకానొక సందర్భంలో తన భర్త రణబీర్ కపూర్ తన పెదవులపై లిప్‌స్టిక్‌ను ఎలా ఇష్టపడరో వెల్లడించింది. దానిని తుడిచివేయమని తరచుగా అడుగుతాడని చెప్పింది. దీంతో రణబీర్ విషపూరితమైన ఎరుపు జెండా భర్తగా దూషణలు ఎదుర్కొన్నాడు. రకరకాల కారణాలతో అలియా భట్– రణబీర్ కపూర్ ఇటీవల చాలా ప్రైవేట్ జంటగా మారారు. ఈ మార్పును అభిమానులు ఆరాధిస్తున్నారు. ఇది ఆహ్వానించదగినది. ఇటీవల రణబీర్ కపూర్ కూడా ట్రోలింగ్‌పై స్పందించారు. తాను సోషల్ మీడియాలో లేనని, కాబట్టి ప్రతికూలతకు దూరంగా ఉన్నానని సంతోషంగా పేర్కొన్నాడు.

# 'వార్ -2' కోసం టైగర్ డేట్..టైమ్ ఫిక్స్ చేసాడా?



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్– యంగ్ టైగర్ ఎన్టీఆర్ లతో భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్–2ని ఆయాన్ ముఖర్జీ తెరెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా షూటింగ్ కూడా మొదలైపోయింది. కానీ హృతిక్ కానీ... టైగర్ కానీ ఇంకా రంగంలోకి దిగలేదు. ఆయన్ వాళ్లిద్దరు లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. తాజాగా స్పెయిన్ లో మొదటి షెడ్యూల్ కూడా పూర్తయింది. మరి హృతిక్..తారక్ టీమ్ తో ఎప్పుడు కలవబోతు న్నారు? అంటే.. హృతిక్ ఏ క్షణమైనా ఫ్లైట్ ఎక్కొచ్చు. ఇప్పటికే ఆయన నటిస్తోన్న ఫైటర్ తుది దశకు చేరుకుంది. వార్ – 2కి సంబంధించి హృతిక్ కసరత్తులు మొదలు పెట్టి నెలలు గడుస్తోంది. ఈ నేపథ్యంలో హృతిక్ ఎంట్రీ ఎప్పుడైనా ఉండొచ్చు. మరి యంగ్ టైగర్ యుద్ధ భూమిలోకి దిగేది ఎప్పుడు అంటే? అందుకు కూడా సమయం ఆసన్నమైనట్లే కనిపిస్తోంది. తాజా అప్‌డేట్ ప్రకారం ఎన్టీఆర్ జనవరి 2024 నంచి డేట్లు కేటాయించినట్లు వినిపిస్తుంది. భారీ యాక్షన్ థ్రిల్లర్ కావడంతో పాటు ఎన్టీఆర్ పాత్ర కీలకం కావడంతో చాలా రోజులు డేట్లు కేటాయిం చినట్లు తెలుస్తోంది. ఇందులో ఆయన నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర పోషిస్తున్నట్లు వినిపిస్తుంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ ఏడాది చివరకల్లా ఎన్టీఆర్ దేవర షూటింగ్ పూర్తిచేసి ఫ్రీ అయిపోతాడు. అనంతరం సంక్రాంతి తర్వాత వార్ –2 సెట్స్ కి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

అలాగే వార్ –2 చిత్రం వచ్చే ఏడాది మొత్తం కేవలం షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ దశలోనే ఉంటుం దిట. 2025 జనవరిలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్ ఎంపికైంది. ఇంకా కొంత మంది కీకల నటులు తీసుకోవాల్సి ఉంది. ఈ చిత్రాన్ని యష్ రాజ్ ఫిలిమ్స్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.

# బాక్సాఫీస్ ని బ్లాస్ట్ చేసే దివాలీ హీరో ఎవరు?



మొన్నే దసరా వెళ్లింది. భగవంత్ కేసరి లియో లాంటి చిత్రాలు సీజన్ ని ఎన్ క్యాష్ చేసుకున్నారు. ఆ రెండు సినిమాలు మంచి విజయంతో బాక్సాఫీస్ మోతెక్కింది. ఇక దీపావళి కూడా ఎన్నో రోజుల్లో లేదు. మరో వారంలో ఆ పండుగ కూడా వచ్చేస్తుంది. ఈసారి దివాలీ తొందగరా వచ్చేసింది. దసరాకి–దివాలీకి పెద్దగా గ్యాప్ కనిపించలేదు. దసరా వెళ్లిన రెండు వారలకే దీపావళి కూడా రావడంతో తెలుగు సినిమాలేవి పెద్దగా రిలీజ్ లేవు. ఉంటే కొన్ని చిన్నా చితకా సినిమాలుంటాయి తప్ప! ఏ స్టార్ హీరో సినిమా రిలీజ్ కాలేదు. అయితే అనువాదాల రూపంలో ముగ్గురు స్టార్ హీరోలు మాత్రం పటాస్ లో పేలడానికి రెడీగా ఉన్నారు. వాళ్లే సల్మాన్ ఖాన్.. కార్తీ.. లారెన్స్..ఎస్. జె సూర్యలు. దివాలీ పోటీ ఈ ముగ్గురు మధ్యనే కనిపిస్తుంది. పైగా ఈ చిత్రాల్ని టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థలు రిలీజ్ చేయడంతో పోటీ తీవ్రంగానే ఉందనిపిస్తుంది. మూడు సినిమాల రాకతో భారీ ఎత్తున థియేటర్ల సర్దుబాటు జరుగుతుంది. కార్తీ హీరోగా నటించిన జపాన్ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియో రిలీజ్ చేస్తుంది. నాగార్జున–కార్తీ మధ్య మంచి స్నేహం ఉంది. ఇద్దరు కలిసి ఊపిరి చేసారు. అలాగే కార్తీ నటించిన సర్దార్ ని కూడా ఇదే బ్యానర్ గతంలో రిలీజ్ చేసి నష్టాలు చూసింది. ఇప్పుడా లెక్కలు బ్యాలెన్స్ చేసేలా జపాన్ హక్కులు కార్తీ అన్నపూర్ణ సంస్థకి ఇచ్చాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో జపాన్ పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. మరోవైపు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో లారెన్స్..ఎస్. జె సూర్య నటించిన జిగర్ త్తాండా డబుల్ ఎక్స్ ఎల్ కి కూడా క్రేజ్ బాగానే ఉంది. ప్రచార చిత్రాలు మంచి హైప్ తీసుకొచ్చాయి. ఈ చిత్రాన్ని సురేష్ బాబు– ఏషియన్ సునీల్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఇక సల్మాన్ ఖాన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ టైగర్ –3 కూడా రిలీజ్ అవుతుంది. యశ్ రాజ్ ఫిలింస్ నిర్మించిన ఆ చిత్రానికి తెలుగు నుంచి దిల్ రాజు అండ ఉంది. దీంతో ఈ సినిమా కూడా పెద్ద ఎత్తున రిలీజ్ అవుతుంది. ముగ్గురి మధ్య పోటీ ఉంటుంది. అంతిమంగా బాక్సాఫీస్ వద్ద పటాస్ లా భారీ శబ్దంతో పేలేది ఏ హీరో అన్నది చూడాలి.

# బాలయ్యని చూసి బాలీవుడ్ నేర్చుకోవాలి!



పాయల్ ఘోష్ కొన్నాళ్ల గా బాలీవుడ్ పై తీవ్ర ఆరోపణలతో మండిపడుతోన్న సంగతి తెలిసిందే. లైంగిక వేధింపుల నుంచి మొదలైన పాయల్ దాడి అప్పటి నుంచి ఏదో విషయంపై బాలీవుడ్ ని విమర్శిస్తుంది. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసే ప్రతీ అందే తీరున హైలైట్ అవుతుంది. తాజాగా నటసింహ బాలకృష్ణ ని చూసి బాలీవుడ్ నటులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది అంటూ కామెంట్ చేసింది. బాలకృష్ణ గారు ఈ వయసులోనూ సూపర్ హిట్ సినిమాలు తీస్తున్నారు. ఆయన్ని చూసి మిగతా వాళ్లు నేర్చుకోవాలి అంటూ నర్మగర్భంగా అభిప్రాయపడింది. ప్రస్తుతం ఈ ఈ వ్యాఖ్యలు నెట్టింట సహా బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పటికిప్పుడు పాయల్ ఇలా స్పందిచడానికి కారణం ఏంటో? అంటూ నెటి జనులు ప్రశ్నిస్తున్నారు. ఇక బాలయ్య ఇటీవల కాలంలో వరుసగా విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. రీసెంట్ భగవంత్ కేసరితో మరో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకున్నారు. ఈసినిమాతో బాలయ్యతో పాటు అందరికీ మంచి పేరొచ్చింది. అంతకు ముందు వీరసింహారెడ్డి తో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ రెండింటికంటే ముందు అఖండతో బాక్సాఫీస్ ని మోత మ్రోగించారు. ఈ సినిమాపై బాలీవుడ్ లో సైతం చర్చలు జరిగాయి. హిందీ ఆడియన్స్ ని సైతం చిత్రాన్ని బుల్లి తెరపై వీక్షించి అభిమానం కురిపించారు. అక్కడ ఆడియన్స్ కి ఈ సినిమా ఎంతగానో కనెక్ట్ అయింది. అఖండ వరకూ బాలయ్య నటించిన ఏ సినిమా బాలీవుడ్ లో చర్చ జరగలేదు. తొలిసారి అఖండతో అక్కడా బాలీయ్య పేరు మారుమ్రోగింది. ఇలా నటసింహం వరుసగా నాలుగు విజయాలతో డబుల్ హ్యాట్రిక్ కి చేరువలో ఉన్నారు. మరో రెండు సినిమాలు విజయం సాధిస్తే ఆ రికార్డు బాలయ్య ఖాతాలో నమోదవుతుంది. వీటన్నింటిని విశ్లేషించే పాయల్ ఘోష్ బాలయ్యపై అలాంటి వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది.

# గోపీచంద్ సినిమాలో స్పెషల్ థీమ్ సాంగ్ ?




యాక్షన్ హీరో గోపీచంద్ హీరోగా దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో ఓ మూవీ చేసేందుకు సిద్ధం అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా గురించి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. కాగా ఈ సినిమాలో హీరో గోపీచంద్ చాలా ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. అలాగే ఈ సినిమాలో గోపీచంద్ యాదాద్రి నరసింహ స్వామి భక్తుడిగా కనిపించబోతున్నాడట. సినిమాలో యాదాద్రి నరసింహ స్వామి పై ఓ స్పెషల్ థీమ్ సాంగ్ కూడా ప్లాన్ చేస్తున్నారట. ఈ సాంగ్ కి లీడ్ వచ్చే భారీ యాక్షన్ సీక్వెన్స్ కూడా చాలా బాగుంటుంది అని తెలుస్తోంది. మొత్తానికి గోపీచంద్ – శ్రీను వైట్ల నుంచి పవర్ ఫుల్ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామా రాబోతుందని తెలుస్తోంది. అలాగే, శ్రీను వైట్ల మార్క్ కామెడీ ఎలిమెంట్స్ కూడా సినిమాలో ఫుల్ గా ఉంటాయట. కాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందట. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటెలాతో ఈ ఐటమ్ సాంగ్ ని చేయిస్తే బాగుంటుందని మేకర్స్ ఫీల్ అవుతున్నారు. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ సంస్థ పై ప్రొడక్షన్ నెంబర్ వన్ గా వేణు దోనేపూడి ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇంకా ఇతర నటీనటులు సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటించాల్సి ఉంది. అన్నట్టు ఈ మూవీకి విశ్వం అనే టైటిల్ ని యూనిట్ పరిశీలసిస్తోందట. స్క్రిప్ట్ కి తగ్గట్లుగా ఈ టైటిల్ సరిపోతుందని అంటున్నారు.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989